

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 15 నవంబరు 2025 పేజీలు 8


## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లాకలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినంను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. బాలలు రేపటి బావి భారత పౌరులు అని కలెక్గర్ అన్నారు. విద్యార్థులు బాగా చదవడంతో పాటు ఇతర నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల అభిరుచులు, ఆసక్తి అనుసరించి ఆయాఅంశాల్లో ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. తొలుత విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుని వారితో మాట్లాడించారు. పలువురు విద్యార్థులు తాము భవిష్యత్ లక్ష్యం కలెక్టర్‌గా భావించి వారితో మాట్లాడించారు. బాలల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహణ ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ వీక్షించారు. పెయింటింగ్, ఉపన్యాస పోటీలు... ఆ తర్వాత విద్యార్థులు అందరూ

మిగతా 2లో

## ప్రజలచేతిలో బ్రహ్మాస్త్రం సమాచార హక్కు చట్టం

- సమాచార హక్కు చట్టం పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి
- రాష్ట్ర సమాచార కమిషనర్లు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా, జవాబుదారీ తనాన్ని పెంచేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని స్టేట్ చీఫ్ సమాచార కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓలు, ఏపీఐఓలకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు చంద్రశేఖర్ రెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మోసినా ఫర్విన్ హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సంచిత్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాను నారాయణపేటలో డీపీఏపీగా 25 సంవత్సరాల క్రితం పని చేశానని, అప్పట్లో ఇక్కడ ఆముదాలు, కుసుమలు పండించే వారని గుర్తు చేశారు. ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. నారాయణ పేట జిల్లాలో చాలా తక్కువ పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తే పూర్తిగా సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని, రాష్ట్రంలో నారాయణపేట జిల్లాను నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పిఐఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. వెనుక బడిన జిల్లాలో చట్టంపై అవగాహన ఉందని, అందుకే తాము అవగాహన కల్పించేందుకు వచ్చామన్నారు. జిల్లా ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా సత్వర పరిష్కారం చేయాలని వచ్చాం అన్నారు. ఆర్టీఐ లో రెండు రకాలు అడిగితే ఇచ్చే సమాచారం, అడగక పోయినా ఇచ్చే సమాచారం అని ఆయన చెప్పారు. మేరా పైసా .. మేరా ఇసాబ్ అనేది ఒక ఇంటికి పరిమిత మైనదని, అదే ఒక గ్రామం విషయానికి వస్తే హమారా పైసా... హమారా ఇసాబ్ అనే ప్రశ్నతో ఆర్టీఐ ఉద్భవించిందన్నారు. ఆర్టీఐ చట్టం, సెక్షన్స్ ల పుస్తకాలు ఉన్నాయని, కలెక్టర్ ద్వారా అందరికి వాటిని పంపిస్తామని ఆయన తెలిపారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీఐ ద్వారా సమాచారం పొందే వివిధ మార్గాల గురించి ఆయన క్లుప్తంగా వివరించారు.

మిగతా 2లో

## తెలంగాణను విద్య హబ్‌గా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడకుండా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలి
- నూతన భవన పాఠశాల ప్రారంభోత్సవంలో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**బిజినపల్లి సూర్యన్యూస్:** తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం పైనప్రత్యేక దృష్టి సారించిందని తెలంగాణను విద్య హబ్‌గా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని వట్టెం గ్రామంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన జిల్లా పరిషత్ పాఠశాల నూతన భవనాన్ని ఆయన



ప్రారంభించారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో 1.5 కోట్ల రూపాయలతో ఆరు అదనపు తరగతి గదులు మరియు విద్యార్థులకు మరుగుదొడ్లను నిర్మించడం ఎంతో అభినందించ దగ్గ విషయమని అన్నారు ప్రతి పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వలక్ష్యం అని మన ఊరు మనబడి కార్యక్రమంతో ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుకోవడం జరుగుతుందని అదేవిధంగా విద్యార్థుల మానసికధైర్యం కోసం ఆటల క్రీడా సామాగ్రి తోపాటు స్టేడియాలను ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు విద్యార్థులు మంచిగా చదువుకొని రానించినప్పుడే ఆ కుటుంబం బాగుంటుం దని తద్వారా రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుందని గుర్తు చేశారు విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు ఎంఈఓ రఘునందన్ శర్మబత్తిని అమృత్ రెడ్డి భగవంతుడు గౌడు రామకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి సూర్యాన్యూస్:** భూభారతి, సాదాబైనామా, తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల సందర్భంగా 6391 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో వివిధ స్థాయిల్లో పెండింగ్లో ఉన్న ఆయా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వానికి చెందిన వివిధ భూములు పలుచోట్ల ఆక్రమణలకు గురవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై దృష్టి పెట్టి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, తదితర దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జిల్లాలో ఇప్పటిదాకా 35% మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది అన్నారు. ఆయాపోలింగ్ స్టేషన్ల వారీగా సూపర్వైజర్లు, బిఎల్‌ఓలు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమవసతి గృహాలను తహసిల్దార్‌లు తరచూ సందర్శిస్తూ అక్కడి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేయాలని, అలసత్వం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో అలివేలు, ఆయా మండలాల తహసిల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

పెయింటింగ్ కాంపిటీషన్, ఉపన్యాసపోటీలలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల తర్వాత భోజనం చేసికుంగ్ ఫూపాండా అనే యానిమేషన్ చిత్రాన్ని కేరింతలతో సమావేశ మందిరంలో విద్యార్థులందరూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి వీక్షించి కేరింతలు కొట్టారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలుజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు అంద చేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌లను అందచేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా మహిళా, శిశు , దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఏఎంఓ దుంకు డు శ్రీనివాస్, సీఎంవో సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతల వివరాలు డ్రాయింగ్ పోటీల విజేతలు: 1.పి చరణ్, పదవ తరగతి, జెహెచ్ఎస్ హన్వాడ, 2. సూర్యశంకర్ పదవ తరగతి పిజిఎంఆర్ఎస్ బాయ్స్ వన్ మహబూబ్ నగర్, 3. బి దీపక్ కుమార్ పదవ తరగతి గవర్నమెంట్ హై స్కూల్ శాసబ్ గుట్ట ఉపన్యాస పోటీలో విజేతలు: 1. శ్రీ హర్షిని పదవ తరగతి బాల్సగర్ గురుకులం, 2. శివాని పదవ తరగతి బీపీహెచ్ఎస్ మహబూబ్నగర్, 3. ఈ శ్వేత 9వ తరగతి టి.జి ఎస్. డబ్ల్యూఆర్ఎస్ రంగారెడ్డిగూడ

## హెూమ్ కేర్ పేషెంట్లకు నాణ్యమైన చికిత్స ఇవ్వాలి - డిఎంహెచ్ఓ జె సంధ్య కిరణ్మయి



గద్వాల ప్రతినిధి సూర్యన్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో సమీక్షా సమావేశంలో ఆస్పత్రిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు, ఎల్డర్ లీకేర్, పాలేటివ్ కేర్, ఎన్సిడి క్లినిక్, సర్వైకల్ స్క్రీనింగ్, జిల్లా మెంటల్ హెల్త్ క్లినిక్, నందు పనిచేస్తున్న సిబ్బందికి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి అందుతున్న సేవలు గురించి స్టాఫ్ ని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పాలియేటివ్ కేర్ నందు పేషెంట్లకు ఇస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకుని హెూమ్ కేర్ వాహనాన్ని పూర్తిగా వినియోగించుకో వాలని. వెళ్లినప్పుడు పేషెంట్ వివరాలు అందుతున్న సేవలు సూచనలు సలహా లు తెలియజేసి అవసరమైన వారిని జిల్లాకు తీసుకొచ్చి అడ్మిషన్ చేయాలని తెలిపారు. హైరిస్కు, మీడియం,లో. కేసులను పర్యవేక్షించాలని. ప్రతిరోజు ఒక గ్రామాన్ని ఎంచుకొని సరైన సమయంలో వెళ్లి చికిత్స అందివ్వాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మీటింగ్లకు వెళ్లి దేశంలో వివరాలు తెలియజే యాలని. అదేవిధంగా వివిధ విభాగాలు పనిచేస్తున్న తీరు అడిగి తెలుసుకు న్నారు. సర్వైకల్ స్క్రీనింగ్, మెమోగ్రఫీ.. మహిళ కేసులను అర్బన్ సెంటర్ల నుండి వివిధ గ్రామాల నుండి నుండి మోటివేషన్ చేసి జిల్లా ఆస్పత్రికి పంపాల ని సూచించారు. ఇట్టి సమీక్ష సమావేశానికి జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్ సార్ మరియు వివిధ విభాగాల స్టాఫ్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు 2035బి26 సంవత్సరానికి బిసి,ఈ బిసి విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని నారాయణపేట జిల్లా బిసి సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు 4వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లిస్తున్నదాన్నారు.విద్యార్థులు ఆదాయ ధ్రువ పత్రం,స్టడీ సర్టిఫికెట్,70 శాతం హాజరు ధృవీ కరణ,తల్లి,లేదా తండ్రి బ్యాంక్ అకౌంట్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్ లైన్ దరఖాస్తు తెలంగాణ ప్రభుత్వ సైట్ ద్వారా చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేసిన పత్రాలను జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు.

## బాల్య వివాహాలు మంచిది కాదు : డాక్టర్ విరోజ



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : బాల్య వివాహాలు చేయడం మంచిది కాదని చిన్నజట్రం పిహెచ్‌సి డాక్టర్ విరోజా అన్నారు.శుక్రవారం నారాయణపేట మండలం బోయిన్ పల్లి లో బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే అమ్మాయిల ఆరోగ్యం దెబ్బతింటుందని భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. పెళ్ళీడు 18 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పెళ్ళిళ్ళు చేయరాదని సూచించారు.బాల్య వివాహాలు నేరమామని అన్నారు.అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జావిద్, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న విద్యార్థులకు మెరిట్ పరీక్ష

మహబూబ్‌నగర్ సూర్యన్యూస్: ఈ నెల 23 న నేషనల్ మీన్స్ కం మెరిట్ పరీక్ష మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహిస్తామని జిల్లా విద్యా శాఖాధికారి ఏ. ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.పరీక్షకు నమోదు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 11వ తేదీ నుండి bsetelangana.gov.in వెబ్ సైట్లో నుండి హాల్ టికెట్లు పొందవచ్చునని వారు పేర్కొన్నారు.

## స్వామికి సమర్పించిన కోడె దూడల వేలం పాట ద్వారా రూ 1.17 000 ఆదాయము



చిన్నచింతకుంట సూర్యన్యూస్: చిన్న చింతకుంట మండల పరిధిలో అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం 2025 సంవత్సరం శ్రీ కురుమూర్తి స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కోడెదూడలను వేలంపాట నిర్వహించగా 18 కోడెదూడలు వేలం పాటు నిర్వహించగా వచ్చిన ఆదాయం రూ 1,17,000 ఆదాయం వచ్చిందని ఆలయ పాలకమండలి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి పర్యవేక్షకులు తిరుపతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ ఎస్ ప్రతాపరెడ్డి పాలకమండలి సభ్యులు భాస్కరాచారి కమలాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీ సైదులు



ఐజ సూర్య న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పురపాలక సంఘం పరిధిలోని ఉత్తనూరు రోడ్‌లో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారంనాడు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.కమిషనర్ పాఠశాల ప్రిన్సిపాల్/ఎస్.ఓ. చెన్న బసమ్మ ని భోజనం నాణ్యత, మెనూ అమలు గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా విద్యార్థి నులకు నాణ్యమైన భోజనం అందించడం అత్యవసరం అని తెలిపారు. విద్యార్థినులకు పౌష్టికాహారం అందేలా చూడాలని, ఇందుకోసం మెనూ ప్రకారం ఏ పూటకు అందించాల్సిన భోజనాన్ని ఆ పూటకు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. పోషకాహార లోపం కారణంగా ఎవరూ ఇబ్బం ది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు, మున్సిపల్ వార్డు ఆఫీసర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి ఇన్ పుట్ డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి : జిల్లా వ్యవసాయ అధికారి



వంగూర్ సూర్య న్యూస్ : మండలంలోని అగ్రి ఇన్ పుట్ డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. యశ్వంతరావు అన్నారు. ఆయన శుక్రవారంమండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని అగ్రి ఇన్‌పుట్ డీలర్లతో సమావేశం నిర్వహించి ముఖ్యమైన సూచనలు అందజేశారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉంచాలని స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఎరువులు కేవలం పాస్ (%రూూ%) మెషిన్ ద్వారామాత్రమే విక్రయించాలని ధరలు లైసెన్స్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. నకిలీ విత్తనాలు పురుగుల మందుల విక్రయాన్ని సహించేది లేదని చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండలం లోని పలు ఎరువు దుకాణాలు మరియు గోదాములను పరిశీలించారు. ఎరువుల లభ్యత నిల్వ పరిస్థితులు భద్రతా ప్రమాణాలు రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సీజన్‌కు సరిపడిన ఎరువుల నిల్వను డీలర్లు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు సమయానికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని పాల్గొన్నారు.

## బడికి రాని పిల్లల్ని గుర్తించి బడికి వచ్చేటట్లు చేయాలి : ఎంఈఓ రవీంద్రబాబు



ధరూర్ సూర్యన్యూస్: మండలపరిధిలోని ఓబులోనిపల్లి ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించిన ఎంఈఓ విద్యార్థుల కు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయుల తరగతి గది బోధనను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. బడికి రాని పిల్లలు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి ఆ పిల్లలు బడికి వచ్చేటట్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగినది. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చేయాలని, మధ్యాహ్నం భోజనాన్ని నాణ్యతతో రుచికరంగా ఉండేటట్లు చూడాలని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది.

## ప్రజలచేతిలో బ్రహ్మాస్త్రం సమాచార హక్కు చట్టం

(మొదటిపేజీ తరువాయి)

నిజానికి ఆర్టీఐ ద్వారా 90 శాతం సమాచారం ఇస్తున్నామని, 10 శాతం మాత్రమే అప్పీలుకు వస్తున్నాయని చెప్పారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ -1 పివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పి ఐ ఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1)(%ఎ%) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం ఆర్టీఏ యాక్ట్ అని ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, హియరింగ్ కు వచ్చినప్పుడు రికార్డులు లేవని సమాధానం ఇవ్వ రాదని ఆయన తెలిపారు. చట్టాన్ని, 61 సెక్షన్ ను పూర్తిగా అర్థం చేసుకోవాలని, జిల్లాలో ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేద్దామని ఆయన సూచించారు.సమాచార కమిషనర్ - 2 మొహిసినా ఫర్వీన్ మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, మే నెలలో కమిషనర్ల నియామకం జరిగిందని, అందుకే తాము జిల్లాల పర్యటన ద్వారా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తూవస్తున్నా మన్నారు. పీఐవోలు లేనిదే ఏం చేయలేమని చెప్పారు. ఆర్టీఐ దరఖాస్తులను ముందు క్షుణ్ణంగా చదవాలని, వాళ్ళు ఏం అడిగారు ? మీరు ఏం ఇస్తున్నారో రెండు కాలమ్స్ వేసుకుని సమాచారం ఇవ్వాలన్నారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. 63కి ఎప్పుడు బదిలీ చేయాలో తెలుసుకోవాలన్నారు. దరఖాస్తు వచ్చిన 5 రోజుల్లో సమాచారం ఇవ్వాలని, లేదా అది ఎవరి శాఖ కు చెందిందో వారికి బదిలీ చేయాలని ఆమె సూచించారు. సెక్షన్ 11 ను ఫాలో చేయాలన్నారు. మొత్తం 31 సెక్షన్ల తో ఉన్న చట్టంలో 11, 12 సెక్షన్లు ముఖ్యం అని ఆమె తెలిపారు. అవగాహన లేనందున దరఖాస్తులు హియరింగ్ వరకు వస్తున్నాయని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని ఆమె తెలియజేశారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు అధికారులకు ఆర్టీఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం స.హ. చట్టంపై సందేహాలను నివృత్తి చేశారు.సమావేశ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలో 104 కేసులు విచారణ కు ఇచ్చామని, అవి పరిష్కారం అయితే సమస్య తీరినట్లే అన్నారు. సమాచార హక్కు చట్టం జిల్లాలో సమర్థవంతంగా అమలు అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్‌లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. ఇది శుభ పరిణామం అన్నారు. జిల్లాలోని అందరూ పీఐవో అధికారులు యాక్ట్ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం కమిషనర్లను శాలువ, మెమెంటోలతో కలెక్టర్, అదనపు కలెక్టర్లు సత్కరించారు.సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, డీఎస్పీ మహేష్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పిఐఓ లు, అప్పీలేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**గండీడ్ మేజర్ న్యూస్:** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం సల్కార్ పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ప్రోసిడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారి సొంత ఇంటి కలను నెరవేరుస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 16న జరిగే సిపిఐ బస్సు జాతా

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్



**పాలమూరు సూర్య న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 15 నుంచి గద్వాల జిల్లాలో ప్రారంభమైన ప్రచార బస్సు జాత ఈనెల 16న ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన బస్సు జాత కార్యక్రమ వివరాలపై మాట్లాడారు. ప్రచార జాతలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బస్సు జాతాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం.బాల నరసింహ, ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాస్, కళాకారుల బృందం పాల్గొంటారని, నగరంలోని క్లాక్ టవర్ వద్ద సాయంత్రం 6 గంటలకు సభ, ఆట,పాటలతో కూడిన ధూమ్ ధామ్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షులు రాజశేఖర్, ఏఐవైఎఫ్ కో- కన్వీనర్ మహేష్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార సంఘం వార్షికోత్సవ వేడుకలు



**గండీడ్ మేజర్ న్యూస్:** 72 వ జాతీయ సహకార సంఘం వార్షికోత్సవ వేడుకలను ఉమ్మడి గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సహకార సంఘం జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం, వారి అభివృద్ధి కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని, రైతులు ప్రాథమిక వ్యవసాయసహకారసంఘాలు అందిస్తున్న సేవలను రైతులు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. నవంబర్ 14 నుంచి 20 వరకు వార్షికోత్సవ వేడుకలు జరగనున్నాయి కావున రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సొసైటీ సీఈఓ ఆశన్న, సిబ్బంది ఖాజా, వెంకటయ్య, గోవర్ధన్, చెన్నయ్య, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



**కోయిలకొండ సూర్యన్యూస్:** సమాజంలో ఉన్న యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే యువతకు గుర్తింపు ఉంటుందని మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం సమీపంలో ఉన్న మైసమ్మ గేటు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన స్వామిటిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, స్వామి టిఫిన్ సెంటర్ నిర్వాహకులు తిరుపతి, మోహన్, శీనివాసులు, పాండ్ గౌడ్, కృష్ణయ్యగౌడ్, రామస్వామి, నాగరాజు, నాగేష్ కురుమయ్య, అశోక్, ఆంజనేయులు ,మట%శీ% రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు లాభదాయకంగా వ్యాపారాల్లో రాణించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** వీ-హబ్ ప్రోత్సాహంతో మహిళా పారిశ్రామిక వ్యాపారవేత్తలు మరింత ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకోవాలి, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ జిల్లాలోని మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వీ%-%హబ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, మహిళలు మరింత లాభదాయకంగా వ్యాపారాల్లో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (%ణ=ణూ%) మరియు తెలంగాణ వీ%-%హబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా పారిశ్రామిక వేత్తలకు మార్కెటింగ్ మరియు వ్యాపారాభివృద్ధి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా వ్యాపారస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారాలను విజయవంతమైన స్టార్టప్‌లుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళలు వివిధ వస్తువులు ఆహార పదార్థాలకు సంబంధించిన తయారవుతున్న ప్రొడక్టులను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా మహిళలు తమ ప్రోడక్టతో ముందుకు రావాలని కోరారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సహకారం, వనరులు, మార్కెట్ అవకాశాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తుందని అవన్నీ అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా నిలదుకునేలా తమ వ్యాపార సంస్థలను ముందుకు కొనసాగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అంతకుముందు వీ-హబ్ నిర్వాహకులు మహిళలకు అందిస్తున్న వ్యాపార సముదాయాల అభిరుచులకు అనుగుణంగా మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా స్టార్టప్‌లను, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి వీ హబ్ ద్వారా అందిస్తున్న సహాయ సహకారాలు, మహిళల వ్యాపార ఆలోచనలకు మార్గదర్శకం ఇవ్వడం, నిధుల కోసం పెట్టుబడిదారులతో (%అఅజవర్శీతం%) కనెక్ట్ చేయడం,స్టార్టప్‌లకు అవసరమైన శిక్షణ, మెంటార్‌షిప్ అందించడం, మార్కెట్‌కు ఎలా చేరుకోవాలో, బ్రాండింగ్ ఎలా చేయాలో, గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక పథకాలు ఇంక్యుబేషన్ సపోర్ట్, బిజినెస్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌లు, గ్లోబల్ నెట్‌వర్కింగ్ తదితర అంశాలపై మహిళలకు నిర్వాహకులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతకుముందు వివిధ వ్యాపారాల్లో నిర్వహిస్తున్న మహిళలు తమ వ్యాపార ఆలోచనలను మార్కెటింగ్ తదితర అంశాలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, వీ హబ్ మహిళ నైపుణ్య అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఊహ, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, డిప్యూటీ కలెక్టర్లు హర్షవర్ధన్, అశోక్, వివిధ శాఖల అధికారులు జిల్లాలోని మహిళా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.పర్వతాలు
- కార్మికుల జీతాలను వెంటనే పెంచాలి : ఇంద్రకంటి బాలస్వామి
- సిఐటియు మండల కన్వీనర్‌గా దశరథ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో సిఐటియు మండల మహాసభలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి అధ్యక్షత వహించిన ఈ మహాసభలో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. పర్వతాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పర్వతాలు ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయని, వారి హక్కులను కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచుతూ కార్మికుల జీవితాలని దెబ్బ తీస్తున్నారని వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించడం ద్వారా కార్మికుల పొట్టలను కొట్టే విధానాన్ని అవలంబిస్తోందని ఆయనమండిపడ్డారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించే కార్యక్రమం కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తున్నదని పేర్కొన్నారు. కనీస వేతనం రూ.26,000 అమలు చేయడంతో పాటు కనీస వేతన చట్టాలను కఠినంగా అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, రక్షణ చట్టాలు, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి కార్మిక సంక్షేమ సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల జీతాలను తగినంత పెంచాలని, ప్రతి నెలా జీతాలు ఆలస్యం లేకుండా చెల్లించాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు చేపట్టి కార్మికులను సంఘటితం చేస్తామని పర్వతాలు హెచ్చరించారు.కార్మికుల పరిరక్షణ, వారి హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలే మార్గమని పర్వతాలు పిలుపునిచ్చారు.ఈ మహాసభలో సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి దశరథం, ఐకెపి వివోఏల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కళావతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు రాజేందర్, మల్లయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, అల్లివేలు, సులోచన, ఆశా యూనియన్ నాయకురాలు రాణి, శారద, ఐకెపి వివోఏల నాయకురాలు సావిత్రి, సివిల్ సప్లై నాయకులు ఈశ్వర్, బొక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### - నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ధాన్యం బస్తాలను నిల్వ ఉంచిన స్థలంలోని గోడౌన్ పైకప్పు లేకపోవడం చూసి,అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ,ఒకవేళ వర్షం వస్తే ధాన్యం మొత్తం తడిసిపోతుందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పైకప్పు లేని గోడౌన్ ఎలా కేటాయించారని? విధి నిర్వహణలో ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని? తక్షణమే గోడౌన్‌లో నిల్వ ఉన్న ధాన్యాన్ని మొత్తం లిఫ్ట్ చేయాలని, గోడౌన్ పైకప్పు సరిగ్గా లేనందున ఇకనుండి రైతుల నుంచి ఏ రోజు సేకరించిన ధాన్యాన్ని ఆ రోజే లిఫ్ట్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ రామాంజనేయులు, మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్,సింగిల్ విండో కార్యదర్శి హన్మంతు తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి ఛైర్మన్ కొత్తకుర్మా సత్తయ్యను కలిసిన గండీడ్ పిఎసిఎస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ



**గండీడ్ మేజర్ న్యూస్:** ఉమ్మడి గండీడ్ మండలానికి ఎల్.టిలోన్ మంజూరు చెయ్యమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మా సత్యయ్య, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీఈవో భాస్కర్ సుబ్రహ్మణ్యం,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి జిఎం పి.ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీజీఎం సతీష్ రెడ్డి లను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి గండీడ్ మండలానికి కావలసిన దీర్ఘకాలిక రుణాలను వెంటనే మంజూరు చేయాలని జిల్లా ఛైర్మన్ కొత్తకుర్మా సత్తయ్యకు వినతి పత్రాన్ని అందజేసిన గండీడ్ పిఎసిఎస్ ఛైర్మన్ గిరమోని లక్ష్మీ నారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.టి లోన్లకు నిధులు మంజూరైన వెంబడే రైతుల అవసర నిమిత్తం ఎల్.టి లోన్లు మంజూరు మంజూరు చేస్తామని తెలిపారు.

## ఖేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్‌లో అల్లీపూర్ గ్రామ క్రీడాకారిణిలకు బంగారు వెండి పతకాలు




**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** వనపర్తి జిల్లాలోని 14వ తేదీన నిర్వహించినంటి ఖేలో ఇండియా అస్మిత అథ్లెటిక్స్ లీగ్‌లో 2025 – 26 పోటీలలో అల్లీపూర్ గ్రామానికి చెందిన టి. నందిని అండర్ – 16 గర్ల్స్ విభాగంలో 60 మీటర్ల పరుగుపందెంలో సిల్వర్వ మెడల్ సాధించింది టి.మానస అండర్ – 16 గర్ల్స్ విభాగంలో షాట్ పుట్ లోబంగారు పతకం సాధించింది వీరికి వనపర్తి అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నందిమల్ల శ్రీకాంత్, వరల్డ్ లెవెల్ – 1 అథ్లెటిక్స్ కోచెసు చేతులుమీదుగా మెడల్స్ అందుకున్నారు.

## మొక్కజొన్న కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏవో అనిల్



**లింగాల సూర్యన్యూస్:** మండలంలోని అంబటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి గుండురు అనిల్ శుక్రవారంసం దర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. రైతులకు సకాలంలో కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతున్నదో చూడటం కోసం అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తెచ్చే మొక్కజొన్న గింజల్లో తేమ శాతం తప్పనిసరిగా 14% కంటే తక్కువగా ఉండాలి అని స్పష్టంగా సూచించారు. అధిక తేమ ఉన్న ధాన్యం నిల్వలో చెడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉండటం వల్ల, రైతులు ముందుగానే గింజలను ఎండబెట్టి తగిన తేమశాతం వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర లబ్ధి చేరాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు ఉన్నాయా అనే అంశాలను కూడా ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి బి శివానంద్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రతిభను వెతికి తీసేందుకే జనరల్ నాలెడ్జ్ టెస్ట్




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** విద్యార్థుల్లో ప్రతిభను వెతికి తీసేందుకే మెగా జనరల్ నాలెడ్జ్ టెస్టును నిర్వహించడం జరిగిందని మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా మిత్ర ఫౌండేషన్, విద్యా భరోసా కార్యక్రమంలో భాగంగా 250 మంది విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ టెస్టును నిర్వహించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులతో పాటు ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీకాంత్ నేత, ఆచార్యులు కృష్ణ మోహన్ ,రాజు, ఉపాధ్యక్షుడు రవుఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు కార్తిక్, మహేష్, మెంబర్లు తరుణ్, శ్రీకాంత్ మరియు జిలానీ, అరవింద్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# కంటిపొర(శుక్లం) ఆపరేషన్లు దృష్టి పునరుద్ధరణకు దోహదం

**- శంకర నేత్రాలయ చెన్నై కోఆర్డినేటర్ రాజయ్య**

**- లింగాలలో కొనసాగుతున్న ఉచిత కంటి పొర శస్త్రచికిత్స శిబిరం**



**లింగాల, సూర్యన్యూస్:** కంటి సమస్యతో బాధపడే వారి జీవితం అందాకారం కాకుండా వెలుగును ప్రసాదించేందుకు కంటి పొర (శుక్లం) శస్త్ర చికిత్స దోహదపడుతుందని, కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు ఎటువంటి ఆపోహాలు,ఆందోళన చెందకుండా కంటి వైద్య నిపుణులు సూచించిన నియమాలు పాటిస్తూ తగు జాగ్రత్త తీసుకోవాలని శంకర నేత్రాలయ చెన్నై శిబిరం కోఆర్డినేటర్ రాజయ్య, లింగాల క్యాంప్ ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి మండపల్లి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, శంకర నేత్రాలయం చెన్నై వారిచే లింగాల హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న కంటి పొర చికిత్స శిబిరం కొనసాగుతున్నది. శుక్రవారం ఆరవ రోజు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి కంటి సమస్యతో బాధపడుతున్న వారు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి (పొర)శుక్లం నిర్ధారించిన వారికి గురువారం నుండి ఉచితంగా ఆపరేషన్ల ప్రక్రియ మొదలుపెట్టి 17 మందికి అదేవిధంగా శుక్రవారం 17 మందికి శంకర నేత్రాలయ చెన్నై మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ రెండు బస్సులలో కంటి వైద్య నిపుణులు శస్త్ర చికిత్సలు చేసినట్లు వారు వెల్లడిచారు.కాగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి దృష్టి పునరుద్ధరణ- సంరక్షణపై తగు జాగ్రత్తలు వివరిస్తూ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కంటి పొర (శుక్లం) శస్త్ర చికిత్స జీవితాన్ని మార్చే ప్రక్రియగా మారిందని, ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది రోగులకు స్పష్టమైన దృష్టిని పునరుద్ధరిస్తున్నదని అన్నారు. శరీరంలో అతి సున్నితమైన అవయాలు కళ్ళు కాబట్టి కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు కంటి శస్త్ర చికిత్స నిపుణులు చెప్పిన కంటి దృష్టి పునరుద్ధరణకు రక్షణ చర్యలు విధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ తమ జీవితాన్ని వెలుగుమయం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 17 వరకు కొనసాగే కంటిపొర శస్త్ర చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నై శంకర నేత్రాలయ కోఆర్డినేటర్ రాజయ్య,క్యాంప్ ఇంచార్జి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ "దృష్టి" కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లాలో డయాబెటిస్ రోగులెవరూ "దృష్టి" రెటినోపతి స్క్రీనింగ్ నుండి మిస్ కావొద్దు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**సూర్య, వనపర్తిప్రతినిధి:** జిల్లాలో డయాబెటిస్ రోగులందరూ "దృష్టి" రెటినోపతి స్క్రీనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు "దృష్టి" కార్యక్రమం పేరుతో వంద రోజులపాటు నిర్వహించనున్నారు. శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ ఆసుపత్రిలో "దృష్టి" రెటినోపతి స్క్రీనింగ్ శిబిరాన్ని కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికమంది ప్రస్తుతం డయాబెటిస్‌బారిన బాధపడుతున్నారని అన్నారు. డయాబెటిస్ వచ్చిన వారిలో కంటిచూపు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ సమస్యలను జటిలం కాకుండా రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా నిర్ధారణ చేసుకొని చికిత్స పొందవచ్చని తెలిపారు. ఇప్పుడు జిల్లాలోని మధుమేహంతో బాధపడుతున్న వారందరికీ ఉచితంగా రెటినోపతి స్క్రీనింగ్ చేసేందుకు శ్రీకారం చుట్టామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అన్ని పీహెచ్సి ల పరిధిలో స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని మధుమేహ వ్యాధిగ్రస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెటినోపతి స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వైద్య నిపుణులు శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ చేసి చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ స్క్రీనింగ్ చేయించుకోవాలంటే కనీసం మూడు నుంచి నాలుగు వేల రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని, ఇప్పుడు ప్రభుత్వం ప్రజల కోసం ఉచితంగా ఈ అవకాశాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి స్క్రీనింగ్ కోసంశిబిరానికి వచ్చిన మధుమేహ యాదిగ్రస్తులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఒక డయాబెటిస్ పేషెంట్ కు రెటినోపతి స్క్రీనింగ్ చేయడాన్ని పరిశీలించి రిపోర్టు వచ్చిన అనంతరం అతనికి రిపోర్టును అందజేసి వివరాలను తెలియజేశారు.

**ఉచితవైద్య శిబిరానికి హాజరైనకలెక్టర్:** వనపర్తి పట్టణాన్ని అత్యంత సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో సాయి రత్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఇప్పటికే మధుమేహం వ్యాధి బారిన ఎవరైనా పడి ఉంటే జిల్లాలో రెటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ శిబిరానికి వెళ్లి స్క్రీనింగ్ చేయించుకుని కంటి సమస్యలు లేకుండా కాపాడుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతు మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, ఈ వ్యాధి చాప కింద నీరు ల విస్తరిస్తుందని మధుమేహం బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయంతోనే మంచి ఆరోగ్యం

**- లయన్స్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి**




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వ్యాయామంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని లయన్స్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ డయాబెడిస్ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు డయాబెటిక్ వ్యాధి విస్తరిస్తున్నదన్నారు. నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు వ్యవహార చెలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమన్నారు. డయాబెటిక్ వచ్చినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార అలవాట్లను మార్చుకోవడంతోపాటు ప్రతినిత్యం వ్యాయామంతో పాటు వాకింగ్ చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి డయాబెటిక్ పరీక్ష చేయించుకోవాలని మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్, ఆమనగల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, డయాబెటిక్ క్యాం చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్, మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు,రీజియన్ కార్యదర్శి తలసానివెంకటరెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ శివరాం, కల్వకుర్తి క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, నరసింహారెడ్డి ,కల్వ మనోహర్, చంద్రశేఖర్, గుబ్బ కిషన్ ,శివ జగదీశ్వర్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మయూరి వేణు గోవింద శ్రీనివాస్, బీచని బాలకృష్ణ, శ్రీనివాస్, కంది ప్రవీణ్ , పాపిశెట్టి శ్రీనివాస్, రవి గౌడ్, జూలూరు వీరేష్, దారమోని గణేష్ గంధే రవి, శ్రీనివాసరెడ్డి, కొరివి వెంకటయ్య, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాంబాబు, చేయూత ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముందంజ

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ. మహేందర్ రెడ్డి



**అమరచింత, సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ముందంజలో ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తూ ఆయన మాట్లాడారు. పట్టణంలోని 3,5,6 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానాలను చేపట్టిన లబ్ధిదారులు వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ త్వరగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటికీ సహకరించాల్సిందిగా మహేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పోసిరి గారి విష్ణు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్, నాయకులు పి తిరుమలేష్, అశ్వక్,నాగు నాయక్, ఇస్మాయిల్, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు

### - మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి



**పెబ్బేరు.సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలంలోని రంగాపురం,పెబ్బేరు,చెలిమిల్ల గ్రామాల్లో శుక్రవారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండ రామిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. రైతుల కష్టానికి తగిన న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.అలాగే రైతులు తేమ శాతం,బస్తాల కొరత,తూకాల సమస్యలపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సింగిల్ విండో పర్యవేక్షణలో పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు.రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో తమ ధాన్యం విక్రయించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు, దయాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,వనం మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి,మాజీ ఉపసర్పంచ్ పులేందర్ రెడ్డి,పిట్ట నాగేంద్రం,బెరికి లక్ష్మయ్య,దాది రాముడు, రవి సాగర్,మహిళలు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## సంకాపురం రాముడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల క్యాంప్ గ్రామస్తులు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ని ఈరోజు ఉప్పల క్యాంపు గ్రామ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఉప్పల క్యాంపు గ్రామ ప్రజలు సంకాపురం రాముడుని శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామస్థులు తమ అభిమానాన్ని, కృతజ్ఞతను ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం, ఉప్పల క్యాంపు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సంకాపురం రాముడు తో గ్రామ ప్రజలు విస్తృతంగా చర్చించారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సలహాలు, సూచనలను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని ప్రభుత్వం

- శిథిలావస్థలో బింగిదొడ్డి స్కూల్ భవనాలు
- విద్యార్థులు భయపడుతూ విద్య అభ్యసించాల్సిన దుస్థితిబీ తక్షణమే నూతన భవనాలు నిర్మించాలి
- బీజేపీ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ డిమాండ్





**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం, బింగిదొడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనాలు తీవ్రమైన శిథిలావస్థకు చేరినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని బీజేపీ అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వసతులు లేక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు. బింగిదొడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి తొమ్మిదో తరగతి వరకు 200కు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే, తరగతి గదులన్నీ పూర్తిగా శిథిలావస్థకు చేరి, పెచ్చులూడి, ఇనుప రాడ్లు తేలి ఎప్పుడు కూలిపోతాయో తెలియని ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా, విద్యార్థులు ప్రతిరోజూ భయపడుతూ విద్యను అభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడింది.కొన్ని గదులైతే పూర్తిగా పాడుబడి, చెత్త కుప్పలాగా మారిపోయాయి. వాటిలోచదువు చెప్పడానికి వీలులేకపోవడంతో, ఉపాధ్యాయులు తప్పనిసరి పరిస్థితుల్లో అన్ని తరగతుల విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఒకేచోట కూర్చోబెట్టి బోధించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పేద విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, టాయిలెట్స్ వంటి కనీస వసతులను కూడా కల్పించలేకపోవడం దారుణమన్నారు.



"ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పేద కుటుంబాలకు చెందినవారు. వారికి విద్య అందని ద్రాక్షగా మిగులుతుంది. వారి భవిష్యత్తు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది" అని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. నేటి బాలలే రేపటి పౌరులు" అంటూనే, ఆ పౌరులకు కనీస విద్య కూడా అందకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని గోపాలకృష్ణ అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలను తనిఖీ చేసి, అవసరమున్న చోట నూతన భవనాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే, భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు నరసింహులు, శివన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాటన్ మిల్లు సీసీ కేంద్రాన్ని తనిఖీ చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి కాటన్ మిల్లు సీసీ కేంద్రాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు పిడుగు వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తనిఖీ చేసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 328 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.. అందులో భాగంగా అలంపూర్ నియోజకవర్గంలో ఉండవల్లి మండల కేంద్రంలోని వరసిద్ధి వినాయక కాటన్ మిల్ సీసీ నీ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు రామాంజనేయులుతో ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 2300 క్వింటాలు కొనుగోలు చేయడానికి అనుమతులు ఉన్న అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ చేసుకోవడానికి ఆన్లైన్ ద్వారా కనీసం ఐదు సెకండ్ల వ్యవధిలోనే బుకింగ్ ను నిలిపివేస్తున్నారు. ఇది కేవలం అధికారుల దళారుల మధ్య లోపాయి కారి ఒప్పందం చేసుకొని దళారులు తెచ్చే పత్తిని తొందరగా తీసుకుంటున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాగే దళారులు తెచ్చిన పత్తి తేమశాతం ఎక్కువ ఉన్న మ్యాచరు తక్కువ ఉన్నట్టుగా తప్పుడు సమాచారం ధృవీకరించి దళారులు ఇచ్చే కమిషన్లకు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. రైతులు తెచ్చేతెమ శాతం తక్కువగా ఉన్న ఎక్కువగా ఉందని ఇబ్బంది పెడుతున్నట్టు రైతులు మొరపెట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకొన్న వెంటనే జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పైఅధికారులతో మాట్లాడి ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఆటంకాలు లేకుండా ఇబ్బందులు లేకుండా రైతులు పండించిన పంటను ఒక్క రూపాయి కూడా కమిషన్ తీసుకోకుండా పత్తిని కొనుగోలు చేయాలని అలాగే స్లాట్ బుక్ చేసే సమయాన్ని కూడా పెంచాలని రైతుల తెచ్చే పత్తి తెమశాతం తక్కువ ఉన్న ఎక్కువగా ఉన్నట్టు అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా ఉండాలని మనవి చేస్తూ దళారీలు తెచ్చే పత్తిని కొనుగోలు చేసిన ఎలాంటి అవకతవకలు చేసిన అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రవికుమార్ ఎగ్బోటి, నాగేశ్వర్ రెడ్డి. రాజశేఖర్ శర్మ, మురళి, ఉపేందర్ రెడ్డి, మహేంద్ర, సాయి, పరశు రాముడు, యాదవ్, అంజి, రవి కుమార్ యాదవ్, సుధాకర్ కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్స్యకారులు సమన్వయంతో పనిచేసే హక్కులు సాధించుకోవాలి : డాక్టర్ పగడాల శ్రీనివాస్

### - కొల్లాపూర్ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు ఎల్లయ్య పిలుపు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలోని పిఎంఆర్ ఫంక్షన్ హాల్ మత్స్యకార నాయకులతో శుక్రవారం సందడితో కిక్కిరిసిపోయింది. పలు గ్రామాల నాయకులతో భారీ సంఖ్యలో చేరుకున్న మత్స్యకార నాయకులు, యువకుల ను కలుసుకున్న ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ హాల్ నిండా ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మత్స్యకారుల ఐక్యతే మన బలం ఈ నెల 21వ తేదీన కొల్లాపూర్ పట్టణంలో జరగనున్న ప్రపంచ మత్స్యకార దినోత్సవ బహిరంగ సభను అంగరంగ వైభవంగా నిర్వహించాలి. ప్రతి మత్స్యకార కుటుంబం నుంచి కనీసం ఒక్కరు అయినా తప్పకుండా హాజరై మన శక్తిని చూపుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమం మొత్తం మత్స్యకారుల సంక్షేమం, వారి సమస్యలు, అభివృద్ధి పై చర్చలతో సందడి చేసింది. గ్రామాల నాయకులు కూడా సభ విజయంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి భయ్య వెంకటస్వామి, పెబ్బేటి కృష్ణయ్య, అలాగే పెద్దకొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల మత్స్యకార సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్మన్లు, కార్యదర్శులు పాల్గొని భారీ మద్దతు ప్రకటించారు.సమావేశం ముగిసే వరకు హాల్‌లో నినాదాలు, చప్పట్లతో ఉత్సాహం ఉరకలు వేస్తూ కొనసాగింది. అనంతరం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ కొల్లాపూర్ సభను విజయవంతం చేయడం కోసం మత్స్యకారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## క్రిస్టియన్ కాలనీలో ఘనంగా బాలల దినోత్సవం



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీ లోని అంగన్ వాడి కేంద్రం-3లో శుక్రవారం జవహర్ లాల్ హ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వసీమా సుల్తానా తదితరులు కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు వివిధ ఆటలను ఆడిపించడం జరుగుతుందన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాదినవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వసీమా సుల్తానా, అంగన్ వాడి టీచర్లు కళారంజని,, సువర్ణ, లలిత, ప్రమీల, చంద్రకళ, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ కోటలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్కోట గ్రామంలో మన భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల విద్యాధికారి సూచనలకు అనుగుణంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశానికి మండల విద్యాధికారి పి మురళి కృష్ణ మాట్లాడుతూ ధైర్యం, దేశభక్తి కలిగి ఉండి ఒక లక్ష్యంతో చదివి దేశం మిమ్మల్ని చూసి గర్వించేలా ఎదగాలని తెలిపారులి ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి లిబాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మరియు సంగ్రహణాత్మక మూల్యాంకనం ఒకటి నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల అన్ని రంగాల్లో అభివృద్ధికై కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాధికారి మురళికృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి గంగయ్య తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మ మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**పాలమూరు సూర్య న్యూస్:** స్థానిక టీచర్స్ కాలనీలోని బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర, జూనియర్ సివిల్ జడ్జ్, జేజే బోర్డ్ మెజిస్ట్రేట్ మమతారెడ్డి, ఎక్సైజ్ కోర్టు జడ్జి రవికిరణ్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు చేయూతనిచ్చి విద్యా వైద్యపరంగా, సాంస్కృతికపరంగా చేయూతనిస్తే ఉన్నత వ్యక్తులుగా మారడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు,పుస్తకాలు, పెన్నులు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తి మమతారెడ్డి,జే జే బోర్డ్ మెంబర్ గ్రేసీ, పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజీ చంద్రశేఖర్,ప్రిన్సిపల్ సుజాత,సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

**పాలమూరు సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత పాలమూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం,తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలలను చదువుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నీలమ్మ, జయమ్మ, శివకుమార్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల సహాయక బృందం పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోరు కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలంటే ఇంటి దగ్గర విద్యార్థులు చదివే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధిని అన్ని రకాలుగా చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, ఉపాధ్యాయులు బి.మల్లేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రాల్లో మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ స్కూల్లో విద్యార్థులు బాలలదినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు వారు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఎం శ్రీనివాస్ గౌడ్, ఎం శివ ప్రసాద్, సతీష్ గౌడ్, ఆంజనేయులు,రాము, భాగ్యశ్రీ, భాస్కర్, అనూష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండలంలోని వివిధ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల రాజన్న ఉపాధ్యాయుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నెహ్రూకి పిల్లలంటే అపారమైన ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా బాలలదినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి సంస్కారాలు అలవరచుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ గారి సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల రాజన్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస్ పాఠశాలలో బాలల దినోత్సవము



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని అక్షరాభ్యాస్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం జరుపుకున్నారు. భారతదేశంలో బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. నెహ్రూను పిల్లలు ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారు. పిల్లలంటే నెహ్రూ కు ఉన్న ప్రేమ కారణంగా ఆయన జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటారు. పిల్లలు దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలని ఆయన గట్టిగా నమ్మేవారు. బాలల దినోత్సవం చిన్నారులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన బాల్యం అందించే ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కరుణాకర్ మాట్లాడుతూ పిల్లల హక్కులను ప్రోత్సహించడం వారి విద్య, శ్రేయస్సుకి పాటుపడడంతో పాటు బాలల హక్కులను పెంపొందించాలి. పిల్లలకు విద్య పైనే కాకుండా ఆటలు, వినోదంపై కూడా అవగాహన కల్పించాలి కానీ ఈరోజు ఆ మహానుభావుడికి నివాళులు అర్పిస్తూ బాలలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలలు ఆటలు మరియు డ్యాన్స్ లతో అలరించారు. అనంతరం బాలలకు మిఠాయిలు మరియు ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండలంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా తెలకపల్లి మండల పరిధిలోని జమిస్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిత్రలేఖనం, వ్యాసరచనతో పాటు వివిధ ఆటల పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు డీఈఓ రమేష్ కుమార్ స్వయంగా బహుమతులు అందజేశారు. అనంతరం బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన, ఈ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన డీఈఓ, విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు హర్షోత్సాహాలతో జరుపుకోవడం చూసి ఆనందంగా ఉందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

## జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

## చిన్నారులు అంటే నెహ్రూకు అమితమైన ప్రేమ

## ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న బాలసదనంలో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న చిన్నారులతో కేకు కట్ చేయించి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నెహ్రూ కి చిన్నారులు అంటే అమితమైన ప్రేమ ఉండేదని గుర్తు చేశారు. బాలసదనంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, చిన్నారులను వారు కోరినట్లుగా హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా బాలసదనంలోని చిన్నారులకు విద్యార్థులకు కలెక్టర్ స్వెటర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు. క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. బాలసదనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్కు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజ మండలంలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

## దేశాన్ని సుసంపన్నం చేసిన మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూ: సంకాపురం రాముడు



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబగద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, అయిజ మండలంలో భారతదేశపు మొట్టమొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఏఐసీసీ సెక్రటరీ, అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీ సంకాపురం రాముడు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంకాపురం రాముడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి, దేశాన్ని సుసంపన్నం చేసిన మహనీయుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని కొనియాడారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఆయన కృషి, విజన్ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నెహ్రూ సేవలను స్మరించుకున్నారు.

## శివ స్వాములకు సౌకర్యాలు కల్పించాలి
## శ్రీశైలం ట్రస్టు బోర్డుచైర్మన్ ను కలిసిన అయ్యప్ప స్వాములు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా నవంబర్ 14:శ్రీశైలంలో శివరాత్రి సందర్భంగా వచ్చే శివస్వాములకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మరికల్ కు చెందిన న్యాయవాది అయ్యప్ప ట్రస్ట్ న భ్యులకు విన్నవించారు. శుక్రవారం శ్రీశైలంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రమేష్ నాయుడు,బోర్డ్ మెంబర్ కట్ట సుధాకర్ లను కలిసి కోరారు. వచ్చే రెండు నెలల్లో శివ స్వాములు ఎదుర్కొంటున్న సమస్యల గురించి విన్నవించారు. ఈ సందర్భంగా శివ స్వాములు శివరాత్రి సమయంలో కాలి నడకన ఇరుముడి కట్టుకొని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి లక్షలాదిమంది శివ భక్తులు వస్తున్నారని తెలిపారు. వాళ్లు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారని ఆ ఇబ్బందులు తొలగించాలంటే శివ గురు స్వాములతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు.శివ స్వాములు ఏ ఇబ్బంది లేకుండా దర్శనాల య్యేటట్టు అవకాశం కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ నాయుడు. బోర్డు నెంబరు కట్ట సుధాకర్ మాట్లాడుతు కచ్చితంగా డిసెంబర్ నెలలో శివ గురు స్వాముల సమావే శం ఏర్పాటు చేస్తామని అందులో వచ్చిన సూచనల కనుగొనంగా దేవస్థానం బోర్డు శివ స్వాములకు ఏ ఇబ్బంది లేకుండా దర్శన ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## 24వ వార్డులో అక్రమ సెల్ టవర్ నిర్మాణం ఆపాలి:బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణం 24వ వార్డు పీర్లగుట్ట పంచముఖి ఆంజనేయ దేవస్థానం వెనకాల ప్రభుత్వ స్థలం కబ్జా చేసి ఎటువంటి అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని, దీనివల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్, స్థానిక మహిళలు వ్యతిరేకించారు.వీటిని నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని అడిషనల్ కలెక్టర్ యాదయ్య,మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నందకుమార్, రాములు, దేవన్న, తిరుపతమ్మ, బాగ్యమ్మ, లక్ష్మ, నాగమ్మ, ప్రీమిలా, పద్మ, సుమమ్మ, ఎల్లమ్మ, సింగనామోని, పద్మ, ఉమా, టీవీ శాంతమ్మ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో విషాదం నెలకొంది, ట్రాక్టర్ తో సేద్యం చేస్తూ ఉండగా యంత్రం మార్పు చేస్తున్న సమయంలో అదుపుతప్పి యంత్రం తలకు తగిలిన ప్రమాదంలో రాజేష్( 30) అనే యువకుడు ప్రమాదానికి గురైయ్యాడు ప్రమాదం జరిగిన వెంటనే చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించాడు ఈ సంఘటన తెలిసి కుటుంబంలో మరియు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిజినపల్లి సూర్యన్యూస్:** మండల కేంద్రానికి చెందిన బోనాసి పెద్ద సుబ్బయ్య 54. అనే వ్యక్తి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని జర్నలిస్టు కరిగళ్ళ లలిత సుదర్శన్. శుక్రవారం నాడు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారువారి వెంట బోనాసిరాజు, జి రాములు, జీవరత్నం, కృష్ణయ్యా, గుంపాల లక్ష్మమ్మ, కరిగల్ల కురువమ్మ, సుజాత తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తిలో సహకార సంఘం వారోత్సవాలు ప్రారంభం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆ సంఘ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి ఏడు రంగుల జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్స్ పుల్లారెడ్డి, రాము నాయక్, వెంకటయ్య, కృష్ణ గౌడ్, సీఈవో వెంకట్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

## బీసీ బాలుర వసతి గృహం సందర్శన





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో బుధవారం సాయంత్రం విద్యార్థులను కొట్టిన విషయం గురించి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, తహసీల్దార్ ఇబ్రహీం, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామరాజు, గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, నాని యాదవ్, దున్న భాస్కర్, అనిల్, భరత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా సేవాలాల్ సేన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిల నియామకం



**గోపాలపేట సూర్య:** వనపర్తి జిల్లాసేవాలాల్ సేన జిల్లాఉపాధ్యక్షులుగా జగపతి నాయక్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ తెలిపారు రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు ఆదేశానుసారం నియామకం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేష్ నాయకులు నియమించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జంప్లా నాయక్ శంకర్ నాయక్ పాండు నాయక్ ఉన్నారు.

## ఉద్యాన,పట్టుపరిశ్రమశాఖ (ఆయిల్ ఫెడ్) ఆధ్వర్యంలో అవగాహన



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆధ్వర్యంలో చైర్మన్, డైరెక్టర్లకు, రైతులకు (ఆయిల్ ఫామ్)ఉద్యాన%ఉ%పట్టు పరిశ్రమ శాఖ అందిస్తున్న రాయితీ పథకాల గురించి దామరగిద్ద రైతువేదికలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి సాయిబాబా మాట్లాడుతూ రైతులు రెగ్యులర్ పంటలతో పాటు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారిస్తే మంచి లాభాలను అర్జించవచ్చని ప్రతి మండలంలో 100 ఎకరాలు ఆయిల్ పామ్ సాగు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఎకరాసాగు చేస్తే అంతర పంటలు మరియు నిర్వహణ కోసం సంవత్సరానికి 4200 రూపాయలు సబ్సిడీ రూపంలో రైతు బ్యాంక్ అకౌంట్కు నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు.అలాగే ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అందిస్తున్న వివిధ రాయితీ పథకాలు మామిడి, బత్తాయి, దానిమ్మ, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ వంటి తోటపంటలు మరియు కూరగాయ నారు మొక్కలపై సబ్సిడీ వివరాలను రైతులకు ఎచ్ ఈ ఓ వినోద్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పుట్టి ఈదప్ప ,డైరెక్టర్లు,మండల రైతులు,డీసీసీబీ అసిస్టెంట్ రిజిస్టర్ రాంగోపాల్ ,మక్తల్ క్లస్టర్ ఉద్యానశాఖ అధికారి రామకృష్ణ ,ఆయిల్ ఫీడ్ డీఎం వెంకటేష్ ,ఫీల్డ్ ఆఫీసర్స్ నవీత,జ్యోతి,ప్రియ,ఏఈఓ లు అజయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక ఆత్మీయ సమ్మేళన వన భోజన ఆహ్వానం పత్రికను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేసిన - కురువ సంఘం నాయకులు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ఈనెల 16వ తేదీ ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా బీరలింగేశ్వర స్వామి దేవాలయం నందు కురువ మదాసి కురువ/మదారి కురువ అధ్వర్యంలో ఏర్పాటు కార్తీక ఆత్మీయ సమ్మేళన వనభోజన ఆహ్వాన పత్రికను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులకు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉప ఎన్నిక గెలుపు సీఎంకు గిఫ్ట్...
## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెక్కం శ్రీకాంత్.



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ గెలుపు సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బికం శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని లోను జూబ్లీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గెలుపు సందర్భంగా నడిగడ్డలోని ప్రజలు బాణ సంచాలు కాల్చి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ కాంగ్రెస్ కార్యకర్తలు శివ రాముడు మహేష్ చాంద్బాషా శివ తదితరులు పాల్గొన్నారు

**తప్పిన పెను ప్రమాదం :** 44వ జాతీయ రహదారి మీదుగా అతివేగంగా వస్తున్న కారును ఆర్టీసీ బస్సు తప్పించగా వెనుక నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు ఆర్టిసి బస్సులు ఢీకొనడంతో రెండు బస్సుల అద్దాలు పగిలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే. శుక్రవారం సాయంత్రం వేళ మానవపాడు స్టేజి 44 జాతీయ రహదారి మీద ఓవర్ స్పీడ్ తో వస్తున్న కారు అదుపుతప్పి బోల్తాగా పడగా దాని తప్పించకపోయిన బస్సును ప్రైవేటు బస్సు ఢీకొనడంతో రెండు బస్సులోనే 50 మంది ప్రయాణికులు ప్రమాదం నుంచి గట్టెక్కినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాద సంఘటన చోటు చేసుకో పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కారు ఓవర్ స్పీడ్ ప్రధాన కారణమని తెలుస్తుంది.

## జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. విద్యార్థుల బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు.¯ ㄱజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే సురేష్ మాట్లాడుతూ ,తల్లిదండ్రులు తమ పిల్లలను సక్రమంగా బడికి పంపాలని,ప్రభుత్వం తమ పిల్లలకు ఉచిత పుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తుంది అని తెలిపారు.అలాగే పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నామని,తల్లిదండ్రుల సహకారం అందజేయాలని అలాగే పిల్లలు బాగా చదివి మంచి ఉత్తీర్ణతో పాస్ అవ్వాలని ఎల్లప్పుడు మా సహకారం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు. ఇట్టి సమావేశంలో స్టాఫ్ సెక్రటరీ ఏ.శంభు లింగం ఉపాధ్యాయులు అమృత్ తిప్పన్నా, మల్లికార్జున్, బాలరాజ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనయ్య, సక్సేన,విజయలక్ష్మి, రమాదేవి, అరుణ బి,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎచ్‌సిను ఆకస్మిక తనిఖీ చేసిన డీ ఎం ఎచ్ ఓ : డా.జయచంద్ర మోహన్



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ను శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చెంద్రమోహన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దామర్ గిద్ద ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో అన్ని రికార్డ్స్‌ను పరిశీలించి మాట్లాడుతూ అందరూ సమయపాలన పాటించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, డెలివరీ ల సంఖ్య కూడా పెంచాలని సూచించారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా కార్యక్రమ సమన్వయకర్త బిక్షపతి, డాక్టర్ భరత్ సింహ రెడ్డి, డాక్టర్ ఐశ్వర్య, వెంకటేష్ సూపర్ వైజర్, నర్మదా స్టఫ్ నర్స్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు



**కోయిలకొండ సూర్యన్యూస్:** జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కోయిలకొండ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలను జరుపుకున్నారు. కార్యకర్తలు పెద్దఎత్తున బాణాలు కాలుస్తూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్. కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు విక్రమ్ తేజ గౌడ్. పార్టీ నాయకులు సత్య పాల్ రెడ్డి. గౌస్. పి .శేఖర్. రవి నాయక్. వై. పవన్ కుమార్ గౌడ్. రామస్వామి సందీప్. మోహన్ రెడ్డి, అంకిళ్ల రవీందర్ రెడ్డి,దస్తు.మనోజ్. వెంకటయ్య. శేఖర్‌రెడ్డి. సేర్ వెంకటపురం నర్సింలు. బాలకృష్ణయ్య. పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై ప్రజల విశ్వాసానికి నిదర్శనం జూబ్లీహిల్స్ గెలుపు
## అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పాలనపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం నిదర్శనమని అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం అడ్డాకుల మండల కేంద్రంలో బాణసంచా కాల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాదాపు 25 వేల మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు అద్భుతమని, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి మాకు మరింత ప్రోత్సాహమిచ్చారన్నారు. ఉపఎన్నికలో భారీ విజయం సాధించిన నవీన్ యాదవ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలుఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఫలితాల సరళితో బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదని అధికారం కోసం అడ్డగోలు కూతలు కూసే ఆ పార్టీలకు జూబ్లీహిల్స్ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, దేవరకద్ర మైనార్టీ అధ్యక్షుడు షఫీ, మార్కెట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, దశరథ్ రెడ్డి వేగనాథ్, ప్రశాంత్, రాములు దామోదర్ రెడ్డి, బుచ్చన్న రాములు, నరేందర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**లింగాల, సూర్య న్యూస్:** బంజారాహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రమైన లింగాలలోని కాంగ్రెస్ బీసీ నాయకులు కురువ శ్రీశైలం ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను శుక్రవారం జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నృత్యాలు చేస్తూ, టపాసులు పేలుస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు కురువ శ్రీశైలం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం చరిత్రలోనే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో జయకేతనం ఎగరవేయడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఆదరిస్తూ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ ప్రజల సమస్యలను తీర్చడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, సురాపురం తిరుపతయ్య, సత్రామ్ రాజు, బుడ్డయ్య, వెంకటేష్,గుత్తి వెంకటయ్య, నందిని, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలవడంతో శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు నవీన్ యాదవ్ ను బారి మెజార్టీతో గెలిపించారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, ఈ గెలుపుతో ప్రతిపక్షాలకు గట్టి ఎదురు దెబ్బ తగిలిందన్నారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు నమ్మకం అని మరోసారి రుజువు చేశారన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు గోరటి శ్రీను, ఎజాస్, రమకాంత్ రెడ్డి, రామరాజు, నాని యాదవ్, శేఖర్, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, ఆరిఫ్, దామోదర్ రెడ్డి, సైదులు గౌడ్, దున్న భాస్కర్, గణేష్, రామకృష్ణ, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ జెండా రెపరెపలపై సంబరాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవం, అదేవిధంగా దేశ తొలిప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని సంబరాలు నిర్వహించారు, నెహ్రూ చౌరస్తాలో బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేశారు, సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతకు ప్రజలు 24, 729 భారీ ఓట్ల మెజారిటీతో ఉప ఎన్నిక విజయం అందించారని నాయకులు పేర్కొన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఇదేవిధంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వబోతున్నట్లు వారు పేర్కొన్నారు, అదే ప్రకారం జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర సమరయోధుడిగా, తొలి ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలు కొనియాడారు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కాంగ్రెస్ నాయకురాలు గుగ్గిల ప్రకాష్ మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్ మాజీవైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్ మాజీ ఎంపిటిసి శివారెడ్డి విరం బిచ్చి రెడ్డి మాజీఉప సర్పంచ్ బాల గౌడ్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు మామిళ్ళపల్లి శారద కాంగ్రెస్ నాయకులు బి రాముడు మైనార్టీ నాయకులు జిలాని ఫరీద్ వాటర్ లక్ష్మణ్ తుమ్మ రామకృష్ణ తెలకపల్లి కాంగ్రెస్ యువ నాయకులు రాజు కిరణ్ మల్లేష్ శివ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**కోడేరు, సూర్య న్యూస్:** బంజారాహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేలుస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం చరిత్రలోనే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో జయకేతనం ఎగరవేయడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ ప్రజలు ఆదరిస్తూ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో దూ రెడ్డి సురేందర్ రెడ్డి, సాయిరాం రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు జగన్మోహన్ యాదవ్, పోదేండ్ల సురేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు, విష్ణు, పుట్ట రాము, తిరుపతయ్య, పెద్దబాల పీరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ గడ్డ -కాంగ్రెస్ పార్టీ అడ్డా
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బాల్ రామ్ గౌడ్

**చారకొండ, సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను 24979 ఓట్ల అఖండ మెజారిటీ తో విజయం సాధించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ,రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని మరో సారి నిరూపితం కావడం జరిగింది. కావున చారకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్ , ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గోరటి శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకలి గణేష్ గౌడ్, జెసిబి వెంకటయ్య గౌడ్, మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ సత్తార్, గ్రామ అధ్యక్షులు లింగారం లక్ష్మయ్య, కూకుదాల శ్రీనివాస్, నరసింహ చారి, దశరథం, యాదయ్య, నిజాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారు

## బీఆర్ఎస్ అసత్యప్రచారాలను ప్రజలు నమ్మలేదు
## బీఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయం
## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం పట్ల వనపర్తి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** సీఎం.రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారనడానికి ఈ ఎన్నికల నిదర్శనమని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ లు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి ఒకరికొకరు మిఠాయి తినిపించుకొని, సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి ప్రజలు మరింత ప్రోత్సాహం ఇచ్చారని తెలిపారు.మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలైన ఇవాల్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికైనా రేపటి స్థానిక సంస్థల ఎన్నికలైనా కాంగ్రెస్ దే గెలుపని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఫలితాల సరళితో బీఆర్ఎస్,బీజేపీలను ప్రజలు నమ్మలేదని తేటతెల్లమైందని చెప్పారు. అధికారం కోసం అడ్డగోలు కూతలు కూసే ఆ పార్టీలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారని అన్నారు. వాపును చూసి బలుపని విర్రవీగిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ వైస్ ఛైర్మెన్. కృష్ణ,విభూది నారాయణ, పరుశురాం, గోపాల్, జిజే. శ్రీను, చుక్క రాజు, దేవన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా
## నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
## నవీన్ యాదవ్ జూబ్లీ హిల్స్ లో 24,658 ఓట్ల భారీ మెజార్టీ తో ఘన విజయం



**కొత్తకోట రూరల్ సూర్య:** జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపుతో కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యం లో సంబరాలు,అంబరాన్నంటాయి కొత్తకోట చౌరస్తాలో పెద్ద ఎత్తునా బాణసంచా కాల్చి,స్వీట్లు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ మొదటి నుండీ రౌండ్,రౌండ్ పెరుగుతూ చివ్వరి వరకు ఇదే ఆధిక్యత కొనసాగడం,ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై ఉన్నా అభిమానం,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఈ ఆధిక్యతపై కనిపించిందని అన్నారు. సిట్టింగ్ స్థానం కోల్పోయి బి ఆర్ ఎస్ రెండో స్థానంలో నిలిచిందనీ, బిజెపి పార్టీ డిపాజిట్ గల్లతయ్యిందని అన్నారు. జూబ్లీ హిల్స్ లో విజయం సాధించినా నవీన్ యాదవ్ కు మా అభిమాన నాయకుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తరపున కొత్తకోట మండలం%ఌ%టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి శు భాకాంక్షలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్నబియ్యం,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు,రేషన్ కార్డులు,రైతు రుణమాఫీ, బోనస్ వంటి ఎన్నో పథకాలు ప్రజలు సంతృప్తిగా ఉన్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు మదనాపురం మండల కేంద్రంలో సంబరాలు



**మదనాపురం సూర్య:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మదనాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు బాణాసంచాలు కాల్చిసంబరాలు జరుపుకున్నారు. మండల నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఇదే ఉత్సాహంతో గెలిపించుకుంటామని ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఈ మదనాపరం మండ సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సుక్క మహేష్ కుమార్, మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ నాయకులు అంజాద్ అలీ, సాయిబాబా, డైరెక్టర్ విజయ్,నాగన్న యాదవ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ హరలింగం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్ల రవీందర్ రెడ్డి,నాయకులు భూపాల్ రెడ్డి,కోట్ల రాజేష్, అజర్ ,శ్రీహరి, అంబదాస్, శివకుమార్, నీలకంఠ, నర్సింలు, సత్యం, సంతోష్, నరేష్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల విజయంపై పెద్దకొత్తపల్లిలో బీజేపీ నేతల సంబరాలు. రాబోయే ఎన్నికల్లో సమన్వయంతో పనిచేసే అత్యధిక స్థానాలు గెలిపించాలి. మండల అధ్యక్షుడు పరుశరాముడు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలో బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయాన్ని పురస్కరించుకుని బీజేపీ నేతలు భారీగా సంబరాలు జరిపారు. మండల బీజేపీ అధ్యక్షుడు దేశముని పరుషరాముడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా కాలుస్తూ, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పరుషరాముడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సూపర్ పాలనకు ప్రజలు మద్దతు పలికారు. దేశం అభివృద్ధి దిశగా సాగడానికి బీజేపీనే హామీ అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి అత్యధిక స్థానాలు గెలిపించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర నాయకుడు జలాల్ శివుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో కనుమరుగయ్యే స్థితికి చేరిందని, ప్రజలు తిరస్కరించడంతో ఆ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రాహుల్‌గాంధీ అసత్య ప్రచారాలతో ప్రజలను ఆకట్టుకోలేకపోయారని ఆయన వ్యాఖ్యానించారు.మాజీ మండల అధ్యక్షుడు భీమేష్ రెడ్డి బీహార్ ప్రజలు ఎన్డీఏకు అఖండ విజయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల యాదవ్ మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించాలి. మోదీ అందిస్తున్న సుస్థిర పాలన ప్రతి రాష్ట్రంలో బీజేపీ బలం పెంచుతోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లె జగన్, మేకల శివా యాదవ్, శివ, చిన్నకొత్తపల్లి గ్రామాధ్యక్షుడు లింగస్వామి, పెద్దకర్పాముల నాయకులు లింగస్వామి, ఇతర బీజేపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నాయకులు సంబరాలు



**గోపాలపేట సూర్య:** మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు బీహార్ రాష్ట్రంలో ప్రజలు పూర్తి మెజార్టీ ఏర్పాటు చేసినందుకు బిజెపి నాయకులు ఆనందంతో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## బీహార్ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి విజయం - గద్వాలలో సంబరాలు



**గద్వాల ప్రతినిధి సూర్యాన్యూస్:** గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా దగ్గర జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరాయి. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణలో కూడా ఇదే అభివృద్ధి జోరు కొనసాగుతుంది. 2028లో తెలంగాణలో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా లో కూడా బీజేపీ పార్టీని ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను మరింత బలపరుస్తాం. ప్రజల సమస్యలను పరిష్కరించడం మా పార్టీ ముఖ్య లక్ష్యం. అని ఆయన స్పష్టం చేశారు. బీహార్ ప్రజలు అభివృద్ధి, సుశాసనం, భద్రత, పారదర్శక పాలనకు మళ్లీ ఓటు వేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలు పెద్ద నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్, నరసింహ శెట్టి, పాండు ,గాంజసాయి,శంకర్ ,గంజిపేట తిమ్మన్న,తదితరులు ఉన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ కే బీహార్ ప్రజల పట్టం పేటలో బిజెపి సంబరాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బీహార్ లో బీజేపీ ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ కే ప్రజలు పట్టం కట్టారని బిజెపి నాయకులు అన్నారు.బీహార్ లో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ చేసి మరోసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రం లో బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు.రానున్న రోజుల్లో తెలంగాణ లోను డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రఘువీర్ యాదవ్ ,జి కే.నర్సింలు, రఘురామైయాగౌడ్,సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య,,సైదప్ప,నక్క సత్యనారాయణ,వడ్డే దత్తు, బిజే వై ఎం అధ్యక్షుడు మణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రచార జాతాలను జయప్రదం చేయండి - సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పిలుపు



**అమరచింత, సూర్య న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే బస్సు జాతాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత పట్టణంలోని సిపిఐ జండా కట్ట వద్ద స్థానిక సిపిఐ నాయకులతో కలిసి ఆయన ముగింపు ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశం లో జరిగిన స్వతంత్ర పోరాటంలో అలాగే తెలంగాణ పోరాటంలో వీరోచితంగా పోరాటం చేసిన చరిత్ర ఉందని అన్నారు. బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కోసం వీరోచితమైన పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాలను ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర భాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల పోరాట చరిత్ర ఈ దేశ ప్రజలందరికీ తెలుసని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15 నుండి 21 వరకు రాష్ట్రంలో మూడు ప్రచార జాత లు నిర్వహిస్తు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే గద్వాల జిల్లాలో ప్రారంభమై ఆత్మకూరు అమరచింత కు నేడు ఆరు గంటలకు ప్రచార జాత చేరుకుంటుందనీ తెలిపారు. అమరచింత పట్టణంలో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి ఏ రవీందర్, మాజీ పట్టణ కార్యదర్శి ఏ భాస్కర్, శ్యాంసుందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. కుతుబ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు స్వీయ రక్షణ కోసం కరాటే వంటి శిక్షణలు నేర్చుకోవాలి. బాల్యం ప్రతి చిన్నారి హక్కు

### బాలల చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### బాలల హక్కుల వారోత్సవాలో - జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** జిల్లా కేంద్రంలోని బాల భవన్, గద్వాలలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాల్యం ప్రతి చిన్నారి హక్కు అని, వారు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఎదగాలని అన్నారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలరని, ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా సురక్షితమైన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమ్మాయిలు స్వీయ రక్షణ కోసం కరాటే వంటి శిక్షణలు నేర్చుకోవడం వ్యక్తిగత భద్రతకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే దేశ భవిష్యత్తు బాలలేనని, వారు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. డి.ఎస్.పి మొగులయ్య మాట్లాడుతూ, చిన్నారుల రక్షణ కోసం పలు చట్టాలు అమల్లో ఉన్నాయని, పిల్లలకు ఏ రకమైన ఆటంకం తలెత్తినా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా ఆపదలో ఉన్న బాలలు కనిపిస్తే తప్పనిసరిగా 1098 లేదా 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ, భద్రతకు సంబంధించిన అవగాహనపై చిన్న వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం అనంతరం చిన్నారులు తమ సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు, కార్యక్రమం అనంతరం పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, మెంబర్ ఎన్. శైలజ, డిసిపిఓ లు నరసింహులు, దీప్తి, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు జవహర్‌లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి,విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలుపుని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య సైన్యం అధ్వర్యంలో గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి,మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గద్వాల తాలుకా, పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ సరిత సైన్యం నాయకులు అధిక సంఖ్య లో పాల్గొని నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరచింతలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**అమరచింత, సూర్య న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంపై శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు విజయయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీని నిర్వహిస్తూ పాత బస్టాండ్ సమీపంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థిపై 24 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపొంది విజయ డంకా మ్రోగించారని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఆకర్షితులై ప్రజలందరూ కాంగ్రెస్ వైపేవుండి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ఓటర్లందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోవు స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీలను సీట్లను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాలుస్తూ స్వీట్లను పంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కమలాకర్ గౌడ్, టి. రవికాంత్, దేవరకొండ మోహన్, పోసిరి గారి విష్ణు, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, మాజీ కౌన్సిలర్ ఎం. రాజశేఖర్ రెడ్డి, నాయకులు తిరుమలేష్, బాలరాజు, శరత్, మహమూద్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేట'లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల మెజారిటీ తో ఘన విజయం సాధించడంతో శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎండి. సలీంలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు లోపయాకరిగా ఒక్కటై, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో అబద్దాలు ప్రచారం చేసిన ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీని చిత్తుగా ఓడించార న్నారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సొంత పార్లమెంట్ నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం సిగ్గుచే టన్నారు.ఏక పక్షంగా సాగిన ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజా ర్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపిం చిన జూబ్లీహిల్స్ ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.జూబ్లీహిల్స్ ఘన విజయంతో బిఆర్ఎస్ పార్టీకి ఇక తెలంగాణలోభవిష్యత్తుల లేదని,తెలంగాణ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని మరోసారి స్పష్టమైందన్నా రు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు సుధాకర్, సరాఫ్ నాగరాజు, ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ వినోద్, మార్కెట్ డైరెక్టర్ బోయ. శరణప్ప, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్లమధు సూదన్ రెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, మైనార్టీ సెల్ పట్టణ యూత్ అధ్యక్షులు రహమాన్ చాంద్,యూసూఫ్ తాజ్, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీ న్,సతీష్గౌడ్, మారుతీ, బోయరమేష్, మాజీ ఎంపిటిసి పేరపల్ల శంకర్, కొంకల్ శ్రీనివాస్ రెడ్డి, సత్య రెడ్డి, మాజీద్ పాషా, రవి కుమార్ గౌడ్,అభిలాష్, సిద్ధన్ లక్ష్మణ్, గొల్లలక్ష్మణ్, మారెప్ప,బాపన్ పల్లి అంజప్ప, ఎరుకలి వెంకటయ్య, రవికిరణ్, శ్రీకాంత్, సూర్యకాంత్, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



మాగనూర్ సూర్య న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని వడ్వాట్,అమ్మపల్లి గ్రామాల్లో ఇల్లు లేని అర్హులైన వారికి మంత్రి ఆదేశాల మేరకు మంజూరు చేసీ వారికి సుమారు 48 మంది లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశామన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఇల్లు లేని వారికి సొంతింటి కల నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదవారికి ఒక్కటంటే ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ తోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, అదవి సత్యారం శివరాంరెడ్డి, హౌసింగ్ ఏఈ ఆంజనేయులు, రవీందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రవి,ఆయా గ్రామాల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతులకు నేరుగా వడ్ల బస్తాలు ఇవ్వాలి

### -కలెక్టరు కు వినతి పత్రం అందించిన రైతు సంఘం నాయకులు అంజిలయ్య గౌడ్



నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ : రైతులకు సరిపడా సంచులు అందుబాటులో ఉంచాలని కల్లాల నుండి కొనుగోలు కేంద్రాల దగ్గరకు తీసుకురావడానికి రైతులకు ఖాళీ సంచులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఏ ఓ శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు కల్లాల దగ్గరకు ఖాళీ సంచులు ఇచ్చుటకు నిరాకరించడం వల్ల రైతులకు అదనపు రవాణా చార్జీలు అవుతాయి కాబట్టి తక్షణమే స్పందించి రైతుల కల్లాల దగ్గర నుండి కేంద్రాల వరకు తీసుకొచ్చేందుకు ఖాళీ సంచుల్ని రైతులకు ఇచ్చేటట్లు ఆదేశించాలని కోరారు.అదేవిధంగా గతంలో అనేక సందర్భాల్లో మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కుమ్మకై రైతుల యొక్క ధాన్యాన్ని తరుగు తాలు పేరుతో అధిక కాటాలు వేసి రైతుల్ని నిలువున దోచుకున్నారని అన్నారు కేంద్రాలను అధికారులు పర్యవేక్షించి రైస్ మిల్లుల దగ్గర ఉన్నటువంటి కాటాలను సరిచూడాలని కోరారు. కార్యక్రమం నర్సిమ్హ, దస్తప్ప, మల్లేష్, హన్మంతు, బింపూర్ హన్మంతు, నరహరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుల పండుగలో సత్తా చాటిన నల్లె ఉజ్వల్




కృష్ణ సూర్య న్యూస్ : మండలంలోని కున్ని పీఎం శ్రీ హైస్కూల్ విద్యార్థి నల్లె ఉజ్వల్ జిల్లా స్థాయి చదువుల పండుగ విద్యా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయిలో నిర్వహించిన స్పెల్ బి పోటీలో ప్రథమ బహుమతి, ఇంగ్లీష్ రీడింగ్ ఫ్లూన్సీ విభాగంలో ఉత్తమ ప్రదర్శన చేసి తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో బహుమతి ప్రధాన కార్యక్రమంలో డీఈఒ గోవిందా రాజులు, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా నల్లె ఉజ్వల్ బహుమతులు అందుకున్నారు. ఆనంతరం విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడా పోటీల్లో రాణించాలని విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఉజ్వల్ తండ్రి నల్లె శివరాజ్ సర్కార్ పాఠశాలపై పూర్తి నమ్మకంతో తన కుమారుని సర్కార్ బడిలో చేర్పించి అందరి ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉంటానే ఇప్పుడు జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో విద్యార్థి ఉజ్వల్ విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సర్కారు బడిలో తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని విద్యార్థి నిలబెట్టారని ఉజ్వల్ కృషి పట్టుదల ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దీప,కుటుంబ సభ్యులు,మండల ప్రజలు, ఉపాధ్యాయులు ,గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ,విద్యార్థి విజయం సాధించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులంటే నెహ్రూకి ఎంతో ఇష్టం

### జోగులమ్మ గద్వాల జిల్లా ఆర్డీవో విజయలక్ష్మి



ఉండవెల్లి సూర్య న్యూస్ : దేశానికి మొట్టమొదటి ప్రధాని శ్రీస్తు శేషులు. జవహర్లాల్ నెహ్రూ జయంతిని సందర్భంగా. చిన్నారులు అంటే నెహ్రూ కి ఎంతో ఇష్టమని జోగులాంబ గద్వాల జిల్లా ఆర్డీవో అలివేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు మూత్రశాలలో స్నానపు గదులు భోజనాలు విద్యార్థుల ఉత్సవాలలోనూ పాలుపంచు కొన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యాసరచన ఆటలు పోటీలు వంటి కార్యక్రమాన్ని నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. తక్షశిలా ఉండవెల్లి బొంకూరు పుల్లూరు ఉన్నత పాఠశాలలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు కూడా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పుల్లూరు మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో విద్యార్థినేలే అధ్యాపకుల మారి విద్యా బోధనలు పాఠంశాలను తెలియజేశారు. విశ్వశాంతి వైష్ణవి ప్రైవేట్ కళాశాల యందు పాఠశాలలోనూ బాల బాలికలు వేడుకలను జయప్రదం చేశారు. పాఠశాల యజమాన్యాలు మురళీధర్ రెడ్డి ప్రకాష్ గౌడ్ విద్యార్థులతో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ ప్రిన్సిపాల్ సునంద అధ్యాపక ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి




ధరూర్ సూర్య న్యూస్: మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి మంచిగా చదవాలనీ పాఠశాలకు,తల్లిదండ్రులకు , ఈ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని , అందరూ లక్ష్యం తో చదవాలని లక్ష్యం లేని చదువు వ్యర్థం అని మాట్లాడారు కార్యక్రమం లో పాఠశాల ప్రదానోపాధ్యాయులు రాజేష్ మాజీ సర్పంచ్ లు అంపన్న, తిమ్మప్ప, యువ నాయకులు చిట్టెం పురుషోత్తంరెడ్డి, రంగారెడ్డి, మాజీ విద్య కమిటీ చైర్మన్ రాముడు,రంగన్న గౌడ్ కావాలి బుడ్డన్న తదితరులు పాలుగోన్నారు.

## అయిజ బ్రైట్ స్టార్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

### విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: కరస్పాండెంట్ జెపి ఎస్తేరు రాణి




ఐజ సూర్య న్యూస్ : అయిజలోని బ్రైట్ స్టార్ హై స్కూల్ లో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారంనాడు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా, పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల కోసం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సాహభరితమైన ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, విద్యార్థినిలు సంతోషంగా, ఆసక్తిగా పాల్గొన్నారు. పిల్లలకు భవిష్యత్తులో గుర్తుండిపోయేలా కార్యక్రమాలను నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ ఎస్తేరు రాణి తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ జె పి ఎస్తేరు రాణి ప్రసంగిస్తూ, బ్రైట్ స్టార్ హై స్కూల్ కేవలం విద్యలోనే కాకుండా, వివిధ సాంస్కృతిక రంగాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. మా లక్ష్యం పిల్లలు చదువులోనే కాకుండా, నృత్యం, పాటలు, ఇతర క్రీడలు వంటి అన్ని రంగాల్లో రాణించాలి. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని సకల రంగాలలోకి ప్రోత్సహించడం మా బాధ్యత అని అన్నారు.బ్రైట్ స్టార్ హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, వారిలోని దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తూ, బాలల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్య జ్యోతి.పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



అలంపూర్ సూర్య న్యూస్ : శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎర్రవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టం కాబట్టి ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా నిర్వహిస్తున్నాము. ఆయన కేవలం రాజకీయ నాయకుడు కాదు గొప్ప రచయిత చరిత్రకారుడు ఆయన భారత స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారు. మహాత్మా గాంధీతో కలిసి ఆయన భారతదేశానికి స్వతంత్ర సాధించడంలో ఎంతో కృషి చేశారు. స్వతంత్రం తర్వాత ఆయన మొదటి ప్రధానమంత్రిగా సేవలందించారు. ఈరోజు నెహ్రూ గారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ మన పిల్లలను విజ్ఞానం క్రమశిక్షణతో తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం నెహ్రూ స్ఫూర్తి మనందరికీ మార్గదర్శకంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమనాథ్ మార్కెట్ కమిటీ సభ్యుడు రుక్మాంధ రెడ్డి శ్యామ్ సుందరరావు వెంకటేష్ మదిలేటి హుస్సేన్ కృష్ణ శిరాజ్ భాస్కర్ యువరాజు అంజి తిమాన్న బిచుపల్లి బీసీ రెడ్డి రామకృష్ణ మంద గిరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యంగుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ : బాలల దినోత్సవం సందర్భంగా రోనాల్డ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల నారాయణపేట జిల్లా కేంద్రంలో. బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని పండిట్ చాచా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ అశోక్ గౌరవ చైర్మన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , నారాయణపేట జిల్లా వారు పాల్గొన్నారు. వీరితో పాటుగా శ్రీ యాదయ్య సి దబ్ల్యూ సభ్యులు నర్సింహా పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ,స్పాన్సర్ చేసిన దుప్పట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో. పాఠశాల సిబ్బంది భార్గవి, ప్రీతి, సరిత,జానకి తదితరులు పాల్గొన్నారు.

## మొగ్దుంపూర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ఊట్కూర్ సూర్య న్యూస్ : ఊట్కూర్ మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల మొగ్దుంపూర్ లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని తలపించింది. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొన్నారు. పిల్లలు బాగా చదువుకుని దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, విద్యార్థులకు వారి హక్కులు మరియు బాధ్యతల గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. పిల్లలు వారి హక్కులను వినియోగించుకుంటూనే, తోటివారి పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. ?ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు మహేష్, నర్మద, అపర్ణ, ప్రియాంక మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యమ్మ, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, పద్మ తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మినీ స్టేడియం స్థలంపై వివాదం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అధికారులు స్థల సర్వే చేపట్టగా, ఆ ప్రాంతంలో తీవ్ర స్థల వివాదం చెలరేగింది. సర్వే కోసం ఎంపిక చేసిన ప్రదేశం తమ కబురస్తాన్ అని స్థానిక ముస్లిం వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేసి సర్వే పనులను నిలిపివేశారు. దీనికి ప్రతిగా హిందూ సంఘాల నాయకులు ఘటనాస్థలికి చేరుకుని స్పందించారు. ఆ ప్రదేశం ఎన్నేళ్లుగా హిందూ స్మశానంగా వాడుకలో ఉందని, ఇప్పటికే పలు కులాలకు చెందిన వారి సమాధులు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఇరువర్గాల వాదనలు ఎదురెదురయ్యే పరిస్థితి నెలకొనడంతో, మినీ స్టేడియం కోసం వేరే ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించే అవకాశంపై స్థానికుల మధ్య చర్చ సాగింది. ఈ ఘటన స్థలంలో హిందూ సంఘాలకు చెందిన నాయకులు వెంకటనారాయణ, భీమ్ రాజ్, రాములు, గురునాథ్ రావు, రమేష్, భరత్, రణవీర్, శ్రీకాంత్, మహేష్, బాలాంజనేయులు, దత్తు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ కమిషనర్ ను కలిసిన జిల్లా ఎస్పీ వినీత్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** రాష్ట్ర సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ శ్రీ జి. చంద్రశేఖర్ రెడ్డి నీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వినీత్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం అమలు, పారదర్శకత, ప్రజా సేవల్లో జవాబుదారీతనం వంటి అంశాలపై పరస్పరం చర్చలు జరిపారు. ప్రజలకు న్యాయసమ్మతమైన, వేగవంతమైన సమాచారం అందుబాటు కోసం పోలీసు వ్యవస్థ మరియు ఆర్టిఐ కమిషన్ మధ్య సమన్వయం మరింత బలపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులు అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీసు శాఖ ప్రజాసేవలో పారదర్శకతకు కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

## జిల్లాస్థాయిలో మెరిసిన సిపిఎస్ ఊట్కూర్ విద్యార్థులు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి తృతీయ స్థానాన్ని సాధించారు. పాఠశాల స్థాయి, కాంప్లెక్స్ స్థాయి, మండల స్థాయిలలో ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయిలోకి ఎంపికైన సిపిఎస్ బృందం ఈ ఘనతను సాధించడం గమనార్హం. జిల్లాలోని 13 మండలాల బృందాలు పోటీపడిన సందర్భంలో ఊట్కూర్ సిపిఎస్ విద్యార్థులు తమ ప్రదర్శనతో మూడవ స్థానంలో నిలిచారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విద్యార్థులకు బహుమతులు మరియు నగదు పురస్కారాలను అందజేశారు. తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులు శ్రీనిధి (5వ తరగతి), భవిత (4వ తరగతి), గౌతమ్ నంద (3వ తరగతి). విజేత విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష, అనిల్ తదితరులు అభినందించారు.

## రోడ్డుపై మురుగు పరుగు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని చేగుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మరీ మురుగు నీరు పారుతున్న పట్టించుకోనేవారే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దింతో ఈ కాలనీలో సరైనా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజూ రోడ్డుపై మురుగు పరుగు పెడుతున్న వేరే దిక్కులేకా అలాగే మురుగులో ప్రజలు రాకపోకలు చేస్తున్నారు. ముఖ్యంగా నివాసల ఎదుటే ఆ మురుగు పారుతూ గుంతల్లో నీరు చేరుతూ దోమలు విజృంభిస్తూ,పందులు తిరుగుతూ కంపు, దుర్వాసన వెదజల్లుతూ రోగాల పాలవుతున్నమన్ని గ్రామస్తులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన చిరంజీవి అభిమానుల యువత



**రాజోలి సూర్య న్యూస్:** అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాప అధ్యక్షులు రవణం స్వామి నాయుడు విద్యార్థులకు బ్యాగుల పంపిణి జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత రాజోలి మండల అధ్యక్షులు హొటల్ శివరామయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు చేతుల మీదుగా కొత్త రాజోలి గ్రామంలో న్యూ ప్లాట్స్ పాఠశాల విద్యార్థులందరికీ బ్యాగుల పంపిణీ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వనపర్తి రాయచూర్ షాద్ నగర్ జోగులాంబ గద్వాల కర్నూల్ జిల్లాల నుండి మెగాస్టార్ చిరంజీవి జిల్లా అధ్యక్షులు హాజరు కావడం జరిగింది అలాగే రాజోలి మండల గ్రామాల నుండి మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామి నాయుడు మాట్లాడుతూ ఇక్కడ రాజోలి గ్రామంలో ప్రజలు కానీ యువత గాని అలాగే చిరంజీవి అభిమానులు కానీ కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం నాకు ఎంతో సంతోషం కలిగిందని అలాగే ఈ గ్రామానికి నా వంతుగా ఇక్కడ ఉన్న చిరంజీవి ఫ్యాన్స్ వాళ్ళ కోరిక మేరకు ప్రజలకు సంబంధించిన చిరంజీవి గారి గుర్తింపు కొరకు చిరంజీవి పేరుతో పేదల కళ్యాణమండపం నిర్మిస్తామని అలాగే పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. అలాగే చిరంజీవి ఫ్యాన్స్ శివరామయ్య మెగా స్టార్ చిరంజీవి పేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నా దృష్టికి పడటంతో ఎట్టైనా సరే రాజోలి గ్రామానికి వెళ్లి అతనిని కలిసి ఆ గ్రామానికి భవిష్యత్ తరాలకు గుర్తుండి పోయేలా ఏదైనా మంచి పని చేయాలని మనసులో నిర్ణయం తీసుకొని ఈ గ్రామానికి రావడం జరిగింది కానీ ఇక్కడ చూస్తే పరిస్థితి ఎంతో ఆనందం పరిచే విధంగా ఎంతోమంది అభిమానులు సామాజిక సేవ చేసే యువత ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఉత్సాహపరిచినట్లు అయిందని తెలుపుతూ శివరామయ్య కుటుంబానికి ఎప్పుడు నా అండదండలు ఉంటాయని సభ ముఖంగా ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం పాల్గొన్న అధికారులు స్వామి నాయుడు గారి మాటలు విని మన గ్రామానికి భవిష్యత్తులో మంచి జరుగుతుందంటే మేము కూడా మా వంతు సహాయ సహకారం అందిస్తాము చిరంజీవి సేవలు ఎంతో గొప్పవి మీరు కూడా ఇలాంటి సేవా కార్యక్రమంలో మా రాజోలి గ్రామానికి రావడం మా అందరికీ సంతోషం కలిగిందని తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు చిరంజీవి ఫ్యాన్స్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు జమ్మన్న,జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మండల ఉపాధ్యక్షులు రాము,జడ్పీ జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు యండీ నిషాక్, చిరంజీవి గ్రామ మండల అభిమానులు బుట్ట మౌలాలి,వహీద్,దినేష్,జి వీరేష్, అలవాల శాంతయ్య, చేనేత సేవాసమితి ఎన్జీవో వీరేష్, ఇతర జిల్లాల చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు, మరియు గ్రామ,మండల చిరంజీవి ఫ్యాన్స్ అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా చదువుల పండుగలో ఊట్కూర్ మండల విద్యార్థుల ప్రతిభ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** జిల్లా స్థాయి చదువుల పండుగ పోటీలలో ఊట్కూర్ మండలం విద్యార్థులు విశిష్ట ప్రతిభను ప్రదర్శించి పలు విభాగాల్లో బహుమతులు సాధించారు.స్పెల్ బీ మూడో తరగతి విభాగంలో ప్రాథమిక పాఠశాల వల్లంపల్లిలోని పోతుల నిత్య ప్రథమ బహుమతి గెలుచుకోగా, నాలుగో తరగతి విభాగంలో అవుసలోని పల్లికి చెందిన ఎంపీపీఎస్ విద్యార్థిని మహేశ్వరి ప్రథమ బహుమతిని సాధించింది.ప్రాథమిక స్థాయి క్విజ్ విభాగంలో సిపిఎస్ ఊట్కూర్ విద్యార్థులు శ్రీనిధి, భవిత, రామ్ చరణ్, గౌతమ్ నంద తృతీయ బహుమతి అందుకున్నారు. యుపిఎస్ స్థాయి తెలుగు రీడింగ్ ఆరో తరగతి విభాగంలో పెద్ద జట్రం జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని మమత ద్వితీయ బహుమతిని పొందింది. హై స్కూల్ లెవెల్ తెలుగు రీడింగ్ 9వ తరగతి విభాగంలో చిన్న పొర్ల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని వెంకటేశ్వరి తృతీయ బహుమతిని సాధించింది.మండల విద్యాధికారి మాధవి విద్యార్థులను అభినందిస్తూ, మండలం నుంచి ఈ తరహా ప్రతిభావంతులైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధించి ఊట్కూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు.పెద్ద జట్రం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ, ఊట్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ, చిన్న పొర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ విద్యార్థుల విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందంలో వెంకట్ రెడ్డి, వెంకటరాములు, శుభాంగి, గోపాల్, కేశవులు, తిరుపతి నాయక్, సంతోష్, శశిధర్ రెడ్డి, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా బాలల దినోత్సవం





**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ విజేందిరా బోయి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో ఉత్సాహంగా గడిపారు .విద్యార్థుల యొక్క భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్తు ఏ విధంగా ఉండాలో విషయాన్ని దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు అందరూ పెయింటింగ్ కాంపిటీషన్ మరియు ఉపన్యాస పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల తర్వాత భోజనంచేసి కుంగ్‌ఫూ పాండా అనే యానిమేషన్ చిత్రాన్ని కేరింతలతో ఐడివోసి మీటింగ్ హాల్లో విద్యార్థులందరూ అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సార్ తో కలిసి వీక్షించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు. గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్,డిడబ్ల్యుఓ జరీనా బేగం,ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంవో సుధాకర్ రెడ్డి..అందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు డ్రాయింగ్‌లో 1. పి చరణ్, పదవ తరగతి, జిహెచ్ఎస్ హన్వాడ 2. సూర్య శంకర్ పదవ తరగతి పి జి ఎం ఆర్ ఎస్ బాయ్స్ వన్ మహబూబ్నగర్ 3. బి దీపక్ కుమార్ పదవ తరగతి గవర్నమెంట్ హై స్కూల్ శాసబ్ గుట్ట ఉపన్యాస పోటీలో విజేతలు : 1. శ్రీ హర్షిని పదవ తరగతి బాల్నగర్ గురుకులం 2. శివాని పదవ తరగతి బీపీహెచ్ఎస్ మహబూబ్నగర్ 3. ఈ శ్వేత 9వ తరగతి టీజీఎస్డబ్ల్యు రంగారెడ్డిగూడ

## లక్ష్మీ పల్లి లో వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు...

**- జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్**

**- ప్రతిభా చాటిన విద్యార్థులకు మెడల్స్, సరిఫికెట్ల ప్రదానం**



**మహబూబ్నగర్ సూర్య న్యూస్ ప్రతినిధి:** నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిత దాగి ఉందని జూనియర్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేవరకద్ర మండలం లక్ష్మి పల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం మురళీధర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన, వకృత్వ తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వరుసగా ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను, మెడల్స్ , సరిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ మాట్లాడుతూ బాలల నేస్తం చాచా నెహ్రూ అని అన్నారు. నేటి బాలలే రేపటి నిజమైన శక్తి రూపాలని అన్నారు. పిల్లలంటే పండిట్ జవహర్ లాల్ నెహ్రు కు ఎంతో ప్రేమ అని అందుకే పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచే వారని అన్నారు. ఆయన జన్మ దినం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకోవడం గర్వించ దగ్గ విషయమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం కె.మురళీధర్, ఉపాధ్యాయులు ఆశ్ర ఖాద్రి, విజయలక్ష్మి, సుజాత, మదన్ మోహన్ వెంకట్రాములు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ నుండి అంతరాష్ట్ర ఖైదీ పరార్

### - బృందాలుగా ఏర్పడి గాలింపు చేస్తున్న పోలీసులు



**కల్వకుర్తి సూర్య న్యూస్:** పోలీస్ స్టేషన్ లో ఖైదీ పరారైన ఘటన కల్వకుర్తిలో కలకలం రేపింది. కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాలు... నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం, వీరాయపూర్ గ్రామానికి చెందిన తెలుగు నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డి (32) అనే ఖైదీ పై కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఐదు కేసులు నమోదయాయని ఎస్ఐ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా జైలు నుండి ఈ నెల 11న నాగిరెడ్డిని విచారణ కోసం తీసుకొచ్చామని ఎస్ఐ తెలిపారు, ఈనెల 13 గురువారం రాత్రి 10 గంటల సమయంలో బాత్రూంకు వెళ్ళాడని ముగ్గురు పోలీస్ సిబ్బంది కాపలాగా ఉన్నారని తెలిపారు, బాత్రూం వెంటిలేటర్ కు అమర్చిన అద్దాలు కొంత పగిలిపోయాయని, ఇదే అదనుగా భావించిన సదరు ఖైదీ నాగిరెడ్డి బాత్రూంలోనే ఉన్నట్లుగా పోలీసులను నమ్మిస్తూ వెంటిలేటర్ ద్వారా మెల్లిగా జారుకుని అక్కడినుండి పరారైనట్లు ఎస్ఐ తెలిపారు, కాపలా ఉన్న పోలీసులు నాగిరెడ్డి ఎంతకు బయటికి రాకపోవడంతో బాత్రూం తెరిచి చూడగా నాగిరెడ్డి కనిపించకపోవడంతో ఒక్కసారిగా పోలీసులు షాక్ గురయ్యారు. ఈ విషయాన్ని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, స్పందించిన డివిజన్ పరిధిలోని పోలీసుల సహాయంతో ఖైదీని పట్టుకునేందుకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్టు ఎస్సై పేర్కొన్నారు, ఎంత వెతికినా ఖైదీ నాగిరెడ్డి ఆచూకీ లభించలేదని ఎస్ఐ తెలిపారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలలో ఎక్కడ ఖైదీ నాగిరెడ్డి ఆచూకీ రికార్డు కాలేదని ఎస్సై తెలిపారు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి నాగిరెడ్డి ని పట్టుకునేందుకు మూడు పోలీస్ బృందాలు ఏర్పాటు చేసినట్టు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు, ఖైదీ నాగిరెడ్డి పై 50 కి పైగా కేసులు ఉన్నాయని ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు.

## వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దనీదేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని బండర్ పల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రమును ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని ఆయన తెలిపారు ప్రభుత్వం క్వింటాలకు రూ 2389 మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యాన్ని కి. రూ 500 బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి తహసిల్దార్ కే ఎల్లన్న ఐకెపి ఏపీయం నాగమణి కాంగ్రెస్ నాయకులు మోగిలన్న వెంకటేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటపాటల్లో రాణించడం అభినందనీయం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**పాలమూరు సూర్యన్యూస్:** బాలబాలికలు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించడం అభినందనీయమని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక డిసిసి కార్యాలయంలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవంలో పాల్గొని పాటలు, క్విజ్, నృత్యం, ఉపన్యాసం పోటీల్లో ప్రతిభ చాటి బహుమతులు గెలుచుకున్న చాణిక్య హై స్కూల్ విద్యార్థులను ఆయన అభినందించారు. ఉపన్యాస పోటీల్లో ప్రథమ ద్వితీయ సాధించిన తనీషా,శశాంక్‌లు జ్ఞాపికలు మెడల్స్ సర్టిఫికెట్లు అందుకోవడం గొప్ప విషయం అన్నారు. ఇదే స్ఫూర్తితో మరింతగా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో చాణిక్య పాఠశాల కరెస్పాండెంట్ ఏ. కవిత, ప్రిన్సిపల్ వీర బ్రహ్మచారి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణ చట్టాల అమలుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** జంతు సంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేసి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో %బ్రాజూా% సభ్యులు, పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు, మున్సిపల్ మరియు పోలీసు శాఖల ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కలిసి జంతు సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జంతు సంక్షేమ కార్యక్రమాల అమలు, జంతువుల అక్రమ రవాణా నిరోధం, వధశాలలు మరియు పశువుల మార్కెట్లలో సౌకర్యాల మెరుగుదల, తాగునీటి ఏర్పాట్లు, జంతు ఆశ్రయాల నిర్మాణం, అలాగే అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీలలో %గాదీజ% కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జంతువులపై హింస జరగకుండా ప్రభుత్వం రూపొందించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో జంతువుల పట్ల దయ, కరుణ పెంపొందించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించాలని విద్యాశాఖను ఆదేశించారు. జంతువులను వాహనాల్లో రవాణా చేసే సమయంలో గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాహన పరిమితికి లోబడి రవాణా చేయరాదని స్పష్టం చేశారు. ఆవులు, దూడలు, గేదెలను వధించడం పూర్తిగా నిషేధమని గుర్తుచేశారు. పశువుల రవాణా పై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జంతువులు, పక్షులకు, ఎవరైనా హాని చేస్తే జంతు హింస నివారణ చట్టం, ప్రకారం శిక్షలు తప్పవని జిల్లా కలెక్టర్ తెలిపారు. జంతువులకు ఆహారం, తాగునీరు అందించడం, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం బాధ్యత అన్నారు. తెలకపల్లి, అచ్చంపేట, బిజినపల్లి సంతల్లో జంతువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మున్సిపాలిటీలో వధశాలలు ఏర్పాటు చేసి అధికారుల పర్యవేక్షణలో వధ జరగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పశువైద్య అధికారులు, మున్సిపాలిటీలు మరియు పోలీసు అధికారుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పశువుల మార్కెట్లలో సౌకర్యాల మెరుగుదల మరియు తాగునీటి సదుపాయం, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, సిపిఓ సుజాత, డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు, సెక్టోర్ల అధికారి బడపటి వెంకటయ్య వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల హామీతో పాదయాత్రను విరమించుకున్న న్యాయవాదులు



**పాలమూరు సూర్యన్యూస్:** న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చిన దేవరకద్ర, మహబూబ్ నగర్, అచ్చంపేట ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి, యన్నం శ్రీనివాస్ రెడ్డి, వంశీకృష్ణ సూచన, విజ్ఞప్తి మేరకు అలంపూర్ నుండి అసెంబ్లీ వరకు చేపట్టిన పాదయాత్రను న్యాయవాదులు విరమిం చుకున్నారు. అలంపూర్ బార్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ 6రోజుల పాదయాత్ర శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా భూత్పూ ర్‌లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. న్యాయ వాదులకు భద్రత కావాలని, సమాజ అవసరం కోసం రక్షణ చట్టం అమలు చేయాలని, ఇన్సూరెన్స్, స్టైపండు, సంక్షేమం తదితర డిమాండ్ల కోసం పాదయాత్ర జరుగుతుం దని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు అనంతరెడ్డి, ఆయా జిల్లాలబార్ అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. త్వరలో జరగనున్న క్యాబినెట్ సమావేశం లో న్యాయవాదుల సంఘం ప్రతినిధులను సీఎం తో మాట్లాడిస్తామని, లాయర్ల సమస్యల పట్ల ప్రభుత్వం పాజిటివ్‌గా ఉందని దీక్ష విరమించాలని కోరగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు భూత్పూర్‌లోని కెవిఎన్ ఫంక్షన్ హాల్లో సాయంత్రం వరకు చర్చించుకొని పాదయాత్రను విరమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యేలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేస్తుందనే నమ్మకంతో దీక్ష విరమిస్తున్నట్లు వారు తెలిపారు. బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, కిరణ్, దామోదర్, రవి కిరణ్, మస్తాన్, హన్మంతు రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, బిజెపి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కోడిపందాలపై మెరుపు దాడి

### - 4 కోళ్లు రూ.4000లు పట్టివేత

### - కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి

**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో చిన్నచింతకుంట ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి సిబ్బందితో కలిసి తిరుమలాపూర్ గ్రామ శివారులోని తిప్పలగుట్టలో కొందరు వ్యక్తులు కోడి పందాలు ఆట ఆడుతున్నారు అని సమాచారం రాగా ఎస్ఐ సిబ్బందితో తిప్పలగుట్ట కోడి పందాల ఆటస్థలం దగ్గరికి వెళ్లగా కొందరు వ్యక్తులు కోడిపందాలు ఆడుతుండగా 8 మందిని పట్టుకొనగా మరికొంత మంది పారిపోయినారు అట్టి వ్యక్తుల నుంచి నాలుగు కోళ్లను మరియు నాలువేల రూపాలను స్వాధీనం చేసుకున్నారు అట్టి వ్యక్తులను పోలీస్ స్టేషన్ తీసుకవచ్చి వ్యక్తులపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేటి పల్లలే రేపటి పౌరులు : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నేటి పిల్లలే రేపటి పౌరులు అని విద్యార్థులు చదువు తో పాటు ఆటల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిమళపురంలో బాలల దినోత్సవం సందర్భంగా ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించు కుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "నేటి పిల్లలే రేపటి పౌరులు" అని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచిం చారు. చదువు ద్వారా ఏదైనా సాధించడం సాధ్యమని, చదువు చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో యంగ్ ఆర్టార్స్ క్లబ్ మిడ్-ఇయర్ షోకేస్‌ను కూడా నిర్వహించారు. విద్యార్థులు పిక్చర్ టాక్ షో టెల్ రోల్ ప్లే కార్యకలా పాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించగా, కలెక్టర్ ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయు లు,అలోకిత్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :

వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, కొత్తకోట రూరల్ పాన్‌గల్, ఖిల్లఘణపురం, వీపనగండ్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9959592912